

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**400 రోజులు, 4000 కిలోమీటర్లు**


పాదయాత్రలోని
మీ ఫోటోలను
మీ ఫోనులో పొందండి
ఈ కోడ్ ను స్కాన్ చేసి మీ ముఖాన్ని నమోదు చేయండి
096862 96862 YuvaGalam.com






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

మద్యం స్కాంలో ఉన్న వ్యక్తికి టీటీడీ బోర్డులో సభ్యునిగా స్థానం కల్పిస్తారా..?. అప్రూవరుగా మారడం అంటే.. తప్పుడు పని చేశానని ఒప్పుకోవడమే. అలాంటి వ్యక్తికి టీటీడీ బోర్డులో ఎలా స్థానం కల్పిస్తారు..?. టీటీడీ సభ్యుల నియామకం సహా జగన్ చేస్తున్న అన్ని తప్పిదాలను ప్రజలు గ్రహించాలి. రూ. 10 లక్షల కోట్లు అప్పు చేశారు. ధరలన్నీ పెంచేశారు. ఒక్క ఇండస్ట్రీ లేదు.. ఒక్కరికీ ఉద్యోగం లేదు. కానీ జగన్ అండ్ కంపెనీ అందర్నీ దోచుకుని.. తిరుగులేని విధంగా తయారైంది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2613 కి.మీ.**

26-8-2023 నడిచిన దూరం: **17.2 కి.మీ.**

# భవిష్యత్ గ్యారెంటీకి చంద్రబాబు సంతకం

- పార్టీ సంక్షేమ పథకాల విస్తృత ప్రచారానికి వ్యూహం
- భవిష్యత్ గ్యారెంటీ కింద ప్రతి కుటుంబానికి అందే లబ్ధి తెలియజేయడం
- చంద్రబాబు సంతకంతో పథకాల అమలు హామీ
- జగన్ పని అయిపోయింది... ఇంటికి పోవడం ఖాయం
- భరించలేం జగన్... బైబై జగన్ అని ప్రజలు అంటున్నారు
- సోమవారం నుంచి ఇసుక సత్యాగ్రహం పేరిట పోరాటం
- వెంకన్న పవిత్రతను దెబ్బతీసేలా టీటీడీలో ప్రభుత్వ నియామకాలు : చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోసపూరిత విధానాలతో నానా కష్టాలు పడుతున్న అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్ పట్ల నమ్మం కలిగించడానికి సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టనుంది. రాజమండ్రి మహానాడులో పార్టీ ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ పథకంలోని వివిధ అంశాలను ప్రజలకు వివరించడానికి టీడీపీ ప్రణాళిక రచించింది. శనివారం నాడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో అధినేత నారా చంద్రబాబునాయుడు ఈ ప్రచార విధివిధానాలను వెల్లడించారు.

ఈ 45 రోజుల్లో కోటి కుటుంబాలను స్థానిక పార్టీ నేతలు, శ్రేణులు దర్శించి భవిష్యత్ కు గ్యారెంటీ పథకం కింద ప్రతి కుటుంబానికి అందనున్న సహాయాన్ని గురించి తెలియజేసి రిజిస్ట్రేషన్ చేస్తారు. కోటి కుటుంబాల్లో మూడు కోట్ల పైగా ఉన్న ఓటర్లను సంప్రదించడం లక్ష్యంగా చంద్రబాబు నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి చెందనున్న సహాయం వివరాలతో అధికారంలోకి వచ్చాక వాటి అమలకు హామీ ఇస్తూ చంద్రబాబు సంతకంతో కూడిన ఒక డిజిటల్ సర్టిఫికేట్ ను ప్రతి కుటుంబానికి అందజేస్తారు. ఈ డిజిటల్ సర్టిఫికేట్ తో పాటు భవిష్యత్ కు గ్యారెంటీ పథకంలోని అంశాలను వివరించే కార్డును ప్రతి కుటుంబానికి ఇస్తారు.




### బాబు భరోసా - భవిష్యత్‌కు గ్యారెంటీ అనేదే మన నినాదం

జగన్ మళ్లీ వస్తే రాష్ట్ర పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి..బాబు భరోసా - భవిష్యత్‌కు గ్యారెంటీ అనేదే మన నినాదమని పార్టీ నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. వారికి నమ్మకం కల్పించాల్సిన బాధ్యత

2,4

## జగన్ పెట్టిన కష్టాలు మరిచిపోకుండా కార్యకర్తలు మరింత కసితో పనిచేయాలి

- 28 నుండి మూడు రోజులపాటు ఇసుక సత్యాగ్రహాలు
- 1 నుండి 45 రోజులపాటు బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారోద్యమం
- కోటి ఇళ్లను సందర్శించేలా ప్రణాళిక
- తిరుమల పవిత్రతను మంటగలుపుతున్న జగన్ రెడ్డి
- టీటీడీ చైర్మన్‌గా అన్యమతస్థుడా?
- టీడీపీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో అచ్చెన్నాయుడు

4



**లోపలి పేజీల్లో..**

వైసీపీ ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం : చంద్రబాబు — 8

వెంకన్న స్వామీ..నీ కొండకు నీవే రక్ష — 8

హిందుత్వంపై దాడి చేస్తున్న జగన్ రెడ్డి: వర్ల — 10

రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీ: వంగలపూడి అనిత — 10

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శివా.. పార్టీ నాయకుడివా: చిరంజీవిరావు — 10

ఆగస్టు 23 ఇక నేషనల్ స్పేస్ డే: మోదీ — 14



### భవిష్యత్తుకు బాబు గ్యారెంటీతో జగన్ ఔట్

4

## జగన్ బటన్‌కి పవర్ పోయింది..



- ఇప్పుడు బటన్ నొక్కినా డబ్బు పడటం లేదు!
- ధరల పెంపుతో పేద ప్రజల రక్తం తాగుతున్నాడు
- వారి నిర్వాకంవల్లే మల్లవల్లిలో పరిశ్రమలు తరలిపోయాయి!
- ముఖ్యమంత్రిని కాల్చాలన్నపుడు పోలీసులు ఏమయ్యారు?
- ముసునూరు రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్

నూజివీడు: జగన్‌ది బటన్ ప్రభుత్వం కాదు బఫూన్ ప్రభుత్వం, దేశం మొత్తం ఏపీ వైపు చూసి నవ్వుతున్నారు. ఇప్పుడు బటన్ కి పవర్ పోయింది. అభివృద్ధి చేసి సంక్షేమం చెయ్యాలి కానీ జగన్ అప్పు చేసి సంక్షేమం చేస్తున్నాడు. ఇప్పుడు అప్పు ఇచ్చేవాడు లేక బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ముసునూరు గ్రామస్తులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... జగన్ ప్రజలపై భారం వేసి సంక్షేమం అంటున్నాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు, ఆర్టీసి ఛార్జీలు 3 సార్లు పెంచాడు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల రక్తం తాగుతున్నాడు. రాజధాని లేని రాష్ట్రం, పవర్ లేని రాష్ట్రం,

5

# భవిష్యత్ గ్యారెంటీకి చంద్రబాబు సంతకం






(మొదటి పేజీ తరువాయి)

మనపై ఉందన్నారు. ఈ సమావేశం ద్వారా భవిష్యత్తుకి గ్యారెంటీ - బాబు భరోసా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంతో ఈ ప్రభుత్వ దుర్మార్గాలు, అవినీతిపై ప్రజల్లోకి వెళ్లాం. తరువాత మహానాడు నిర్వహించాము. దాన్ని అడ్డుకోవడానికి అనేక కుట్రలు చేశారు. కానీ రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు తరలివచ్చి, మహానాడుని జయప్రదం చేశారు. అనంతరం ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ప్రారంభించాం. రెండు కార్యక్రమాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేశాం. నియోజకవర్గ ఇన్ ఛార్జ్‌లు రెండు కార్యక్రమాలను విజయవంతం చేశారు. యువగళం పాదయాత్రలో ఏం జరుగుతోందో చూస్తున్నాం. వారే దాడి చేస్తారు.. తిరిగి మనపైనే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. అలానే అంగళ్ళు, పుంగనూరులో వాళ్ల అవినీతి, దోపిడీ బయటపెడతామన్న భయంతో నన్ను అడ్డుకున్నారు. వారే దాడిచేసి, తిరిగి నాతో ఉన్న నేతల పై అక్రమ కేసులు పెట్టించారని చంద్రబాబు చెప్పారు.

## సెప్టెంబర్ 1 నుంచి బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ

బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారంటీ' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభిస్తున్నాం. బూత్ వారీగా రోజుకి 10 ఇళ్లచొప్పున తిరగాలి. అదే సమయంలో యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు ప్రతి ఇంటికి వెళ్లి జరిగే దాన్ని పరిశీలిస్తారు. ప్రజావేదిక అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ప్రతి మండల, పట్టణ, నగర ప్రధాన కేంద్రాల్లో పాదయాత్ర చేసి, డోర్ టు డోర్ ప్రచారం చేసి, ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టి, ఈ కార్యక్రమం ద్వారా ఏంచేయబోతున్నామో తెలియచేస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్పించాలి. మూడోది ఈ కార్యక్రమంలో భాగంగా నేను 35 నియోజకవర్గాల్లో పర్యటిస్తాను. బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో 3 కోట్ల మంది రికార్డులు అప్ డేట్ చేయాలనుకుంటున్నాం. 3 కోట్ల ఓటర్లను కలవాలి. కార్యక్రమంతో 75శాతం మందినే కలుస్తాం. కానీ ఎన్నికల సమయానికి నూటికి నూరుశాతం మందిని కలవగలిగితే ప్రజా చైతన్యం పెరుగుతుంది. వారిలో మా భవిష్యత్ కు భద్రత ఉంటుందనే నమ్మకం కలుగుతుంది. ఈ మొత్తం కార్యక్రమంలో ఎవరికీ ఎలాంటి మినహాయింపు లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## జగన్ పని అయిపోయింది

ప్రత్యర్థి చేసే తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు చాలా వరకు కట్టడి చేశాం. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. మనం ఇదివరకు నిర్వహించిన కార్యక్రమాలతో ప్రజల్లో అనూహ్యమైన మార్పు వచ్చింది. జగన్ పని అయిపోయిందనడంలో ఎవరికీ ఎలాంటి సందేహం అక్కర్లేదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎప్పుడూ మనం పోటీ చేయలేదు. కానీ మొట్టమొదటిసారి మూడు ప్రాంతాల్లో మూడు ఎమ్మెల్సీలు గెలిచాం. పులివెందుల వ్యక్తిని ఎమ్మెల్సీని చేశాం. మన ఎమ్మెల్యేలను లాక్కున్నారు. ప్రజలు మనల్ని గెలిపించిన 23స్థానాలు మనకు లేవు.. ఎలా గెలుస్తారని ఛాలెంజ్ చేశారు. నేనూ ఛాలెంజ్ చేశాను. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని 23 ఓట్లతో గెలిపించాం. దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడు. ఆ తిరగ రాయడమే వైసీపీ పతనం...టీడీపీ గెలుపు అని అప్పుడే చెప్పాను. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన గెలుపుపై వక్ర భాష్యాలు చెప్పారు. చదువుకున్నవాళ్లు మాకు ఓటేయరు.. రూరల్ ప్రాంతాల్లో మాకు మంచి పట్టుందని బుకాయించారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వీళ్లను మరలా గట్టిదెబ్బ కొట్టాలని నిర్ణయించాను. తెనాలి బుర్రిపాలెంలో ఎస్సీల ఓట్లు మొత్తం టీడీపీ అభ్యర్థికే పడ్డాయి. కొండెపి నియోజకవర్గం పాకలలో 30 ఏళ్ల నుంచి మనం గెలిచింది లేదు. 7500 ఓట్లున్న పంచాయతీలో 250 ఓట్లతో గెలిచాం. గెలుపుకోసం ఈ దుర్మార్గులు ఓటుకి రూ.5వేలు పంచారు. మీరిచ్చే 5 వేలు కాదు..రాష్ట్రమే ముఖ్యమని ప్రజలు గట్టిగా చెప్పారు. పొద్దుటూరులో కూడా 5వేలు పంచారు. కానీ గెలవలేదు. వార్డుల్లో పంచాయతీల్లో బ్రహ్మాండంగా గెలిచి చూపించామని చంద్రబాబు చెప్పారు.

## ఇంతటి అమానుష ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు

ఇటీవల ఇండియాటుడే - సీ ఓటర్ సంస్థ సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో చాలా స్పష్టంగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టీడీపీకి 15 ఎంపీ స్థానాలు వస్తాయని తేలింది. వీళ్లు ఇంతకు ముందు చేయించిన సర్వేలు అన్నీ బోగస్ వని తేలింది. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి అమానుష ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు. ఇదొక పనికిమాలిన దద్దమ్మ ప్రభుత్వం.. రాజకీయ కక్షలతో విధ్వంసాలకు తెగబడే ప్రభుత్వం. సవాల్ చేసి చెబుతున్నా... రేపు జరిగే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం నూటికి వెయ్యి శాతం చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం. జగన్ పని అయిపోయిం ది...ఇతను కోలుకునే పరిస్థితి లేదు. శిశుపాలుడు వందతప్పులు చేస్తే, ఇతను వేల తప్పులు చేశాడు. భగవంతుడు కూడా ఇతన్ని క్షమించడు. ఎంత చెడ్డవాడు అయినా ముఖ్యమంత్రి స్థానంలో ఉంటే బాధ్యతతో ప్రవర్తిస్తాడు. కానీ ఇతని ప్రవర్తన భయంకరంగా తయారైంది. ప్రజలు జగన్‌ను భరించే స్థితిలో లేరు.

## సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు టీడీపీ

ప్రజా చైతన్యం తీసుకురావడంతో పాటు, ప్రజలకు ఒక నమ్మకం కల్పిస్తే మనం అనుకున్నది సాధించగలం. మనం చేయాలనుకుంటున్న వాటిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. సూపర్ సిక్స్ తో ఏం చేయబోతున్నామో ఇప్పటికే తెలియచేశాం. సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ. భవిష్యత్ లో జగన్ కంటే మూడురెట్లు అధికంగా సంక్షేమాన్ని అందించే పార్టీ తెలుగుదేశం పార్టీ. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలి. సంపద సృష్టితో ఆదాయం పెరిగితే, సంక్షేమం..అభివృద్ధి సమాంతరంగా కొనసాగుతాయి. దానికే ఈ సైకో ముఖ్యమంత్రి విఘాతం కలిగించాడు. సైకో జగన్ అనడానికి ఒక కారణం ఉంది. మానసిక స్థితి బాగోలేని వ్యక్తులు సైకోగా మారి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేస్తారో చెప్పడానికి ఇతనే పెద్ద ఉదాహరణ. మనం గతంలో చేసిన సంక్షేమం గురించి ప్రజలకు చెప్పాలి. టీడీపీ హయాంలో రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచాము. ఇతను రూ.3వేలు ఇస్తానని మాటతప్పాడు. అదే తెలుగుదేశం అధికారంలో ఉండి ఉంటే ప్రతి పింఛన్ దారుడికి రూ.3 వేలు అందేవి. జగన్ రెడ్డిని నమ్మి ప్రతి పింఛన్ దారుడు ఈ నాలుగేళ్లలో, రూ.30వేల వరకు నష్టపోయాడు. 50 లక్షల మంది రూ.30వేల చొప్పున నష్టపోయారు. ఈ విషయం వారికి అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత మీదే. పింఛన్లతో పాటు, అన్నాక్యాంటీన్లు, విదేశీవిద్య, పెళ్లికానుక, చంద్రన్న బీమా, రైతు రుణమాఫీ, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సీ.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు, ఉచిత ఇసుక, నిరుద్యోగ భృతి, కాపు కార్పొరేషన్ లాంటి ఎన్నో పథకాల్ని ఇతను రద్దుచేశాడు. పుట్టినప్పటి నుండి మరణించేవరకు అన్ని దశల్లో అందరికీ సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత టీడీపీది. చనిపోయిన వారికి గౌరవమైన వీడ్కోలు పలకడానికి మహాప్రస్థానం అమలుచేశాం. ఈ పథకాలు అన్నీ ఏమయ్యాయి? అమ్మఒడి పథకంపై ఏంచెప్పారు ... ఏం చేస్తున్నారు. ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అందరికీ ఏటా రూ.15వేలచొప్పున తల్లుల ఖాతాల్లో వేస్తామన్నారు. తరువాత ఇంటికి ఒక్కరికేనని మాటమార్చారు. అదికూడా ఒక సంవత్సరం ఎగ్గొట్టారు. చివరకు రూ.15వేలను రూ.13వేలు, రూ.12వేలకు చేర్చారు. అందుకే తల్లికి వందనం కార్యక్రమం కింద ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, ఒక్కొక్కరికీ రూ.15వేల చొప్పున ఇస్తామని చెప్పాం. ఈ ఒక్క కార్యక్రమం చాలు వీళ్ల మోసాలను తెలియచేయడానికి. రైతు రుణమాఫీ కింద కేంద్రప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో పని లేకుండా ప్రతి రైతుకి రూ.12,500లు ఇస్తామని చెప్పాం. ఇతను కేంద్రం ఇచ్చే సొమ్ము కాకుండా రూ.7,500లు మాత్రమే ఇచ్చాడు. ఇలా అనేక పథకాల అమల్లో పూర్తిగా విఫలమయ్యారని చంద్రబాబు విమర్శించారు.

## ప్రజలపై వేల కోట్ల భారం

అలానే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పెట్రోల్.. డీజిల్..గ్యాస్ ధరలు పెంచారు. నిత్యావసరాల ధరలు పెంచారు. 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. టీడీపీ హయాంలో ఒక్కరూపాయి కరెంట్ ఛార్జీ పెంచలేదు. రాష్ట్రంలో అసలు కరెంట్ లేకుండా చేసి ప్రజలపై రూ.50వేల కోట్ల భారం వేశారు. ఇదీ వీళ్లు సాధించింది. అప్పులకోసం రైతుల మెడలకు ఉరితాళ్లు వేయడానికి సిద్ధమయ్యారు. రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చి ఉంటే ప్రజలకు కరెంట్ కష్టాలు ఉండేవి కావు. ఇదే విషయాన్ని ప్రజలకు చెప్పండి. ఇసుకాసురుడు ఈ ముఖ్యమంత్రి. రూ.40వేల కోట్లు దోచుకున్నాడు. జేపీ వెంచర్స్, టర్న్ కీ సంస్థల్ని అడ్డంపెట్టుకొని ఎన్జీటీ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక పాలసీలో ఇష్టానుసారం వ్యవహరించారు. ఇసుకంతా తవ్వేయడంతో భూగర్భజలాలు ఇంకిపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇసుకపై ప్రేమచూపుతూ, సాగునీటి ప్రాజెక్టులపై శీతకన్ను వేశారు. కొత్త ఇసుకపాలసీ తీసుకొచ్చి ఇష్టానుసారం దోచేస్తున్నాడు. ఇసుక దోపిడీపై నిలదీస్తే సిగ్గులేని ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. రాబోయే రోజుల్లో ఇసుక సత్యాగ్రహం చేపట్టాలి. ఇసుక సహజ వనరు. మన ఊళ్లల్లో అందరికీ అందుబాటులో ఉండే ఇసుకకు వీళ్లకెందుకు కప్పం కట్టాలని నిలదీయండి. ప్రజలతో కలిసి ఇసుక సత్యాగ్రహాన్ని పెద్దఎత్తున చేపట్టండి. నాలుగేళ్లలో జగన్, పెద్దిరెడ్డి, జేగ్యాంగ్ చేసిన రూ.40వేల కోట్ల ఇసుకదోపిడీ పై ప్రజల్ని చైతన్య పరచండి. పేదలరక్తం పీల్చి దోచుకుంటున్నారని తెలియ చేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## మూర్ఖపు పాలనతో నష్టపోతున్న రాష్ట్రం

మన ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు పెట్టాం. 64 ప్రాజెక్టుల్లో 24 పూర్తిచేసి జాతికి అందించాం. ఈ ముఖ్యమంత్రికి ప్రజలంటే భయం లేదు. 16నెలలు జైల్లో ఉండి వచ్చాడు కదా! కానీ రాష్ట్రం నష్టపోతోంది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఉండుంటే సాగునీటి సమస్య ఉండేది కాదు. పోలవరం పూర్తయ్యేది.. రాష్ట్రమంతా సస్యశ్యామలం అయ్యేది. చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని సర్వ నాశనం చేసింది.

మద్యం ధరలు ఇష్టానుసారం పెంచారు. అమ్మేది కల్తీమద్యం... అది ఎక్కువ ధరకు. మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ చెల్లింపులు లేవు. మద్యం అమ్మకాలతో సాగించే దోపిడీపై సమాధానం చెప్పాలని నిలదీశాను. దోపిడీ ప్రభుత్వం కాబట్టే స్పందించలేదు. ఇతనికి ఎదురుదాడి తప్ప, సమాధానం చెప్పడం తెలియదు. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రానికి మొదలైన అరిష్టం.. పోలవరాన్ని గోదాట్లో ముంచేసింది. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పోలవరం నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తుంది. మూడు రాజధానులని మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడు. మన రాజధాని ఏది అంటే సమాధానం చెప్పలేని దుస్థితి. ఇవే కాదు.. టిడ్కో ఇళ్లకు పార్టీ రంగులేసి పేదలకు అన్యాయం చేశాడు. తన మూర్ఖత్వంతో శాసనమండలిని రద్దుకి ప్రయత్నించాడు. ఎన్నికల కమిషన్‌ను వేధించాడు. హైకోర్టు న్యాయమూర్తుల్ని దోషుల్ని చేశాడు. పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి పల్లెలను అంధకారంలోకి నెట్టాడు. ఆర్థిక సంఘం ఇచ్చే డబ్బుల్ని దారిమళ్లించారు. చివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సైతం రాష్ట్రవాటా ఇవ్వలేని దుస్థితికి వచ్చారు. కేంద్రం ప్రజల కోసం డబ్బులిస్తే, వాటిని సక్రమంగా వినియోగించి, ఎస్సీల సంక్షేమానికి నిధులు ఇవ్వలేకపోయారు. డ్వాక్రాసంఘాలకు కూడా నిధులివ్వలేదు. ఇన్ని దారుణాలు చేసి, ఇంకా రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రజలపై పన్నులు, ధరల భారం వేశారు. ప్రజల ఆదాయం తగ్గిపోయింది. అప్పులు తెచ్చినా ఒక్క రోడ్డు వేసింది లేదు. ఎక్కడా ఒక్క పరిశ్రమ రాలేదు. యువతకు ఉపాధిలేదు. కానీ జగన్ అండ్ కంపెనీ మాత్రం ఆర్థికంగా అభివృద్ధి చెందింది. మరోపక్క రాష్ట్రం దివాళా తీసి.. పేదవాడికి పూట గడవడమే కష్టంగా మారిందని చంద్రబాబు విమర్శించారు.

## వీళ్ల అబ్బ సొమ్ము ఇచ్చినందుకు రుణపడి ఉండాలా?

ఇంకో పక్క భయంకరమైన ప్రచారానికి తెరలేపారు. ప్రజలు ఎల్లప్పుడూ ఈయనకు రుణపడి ఉండాలంట! నాకు, నా కుటుంబానికి ఫలానా పథకం ద్వారా ఫలానా లబ్ధి కలిగిందని చెబుతూ తాను, తన కుటుంబం ఈయనకు రుణపడి ఉండాలని సంతకం పెట్టాలంట. వీళ్ల అబ్బ సొమ్ము ఇచ్చారు.. వీళ్ల తాత జాగీరు పంచారు. రాష్ట్రాన్ని లూటీ చేసిన వ్యక్తి తనకు రుణపడాలంటున్నాడు. ప్రజలకు గోచీ మిగిల్చాడు....అదికూడా లేకుండా చేస్తానంటున్నాడు. దీనిపై ప్రజలు ఆలోచించాలి. ఎన్నికష్టాలు..నష్టాలు వచ్చాయో... మీ ఆదాయం ఎంత పెరిగిందో, మీ జీవన ప్రమాణాలు ఎంతవరకు మెరుగుపడ్డాయో ఆలోచించాలని కోరుతున్నా. ప్రతి వ్యక్తి ఆదాయం తగ్గిపోయింది. అలాంటి పరిస్థితుల్లో మీరుంటే ఈ వ్యక్తి తనకు రుణపడి ఉండాలంటున్నా డు. ఏ వ్యక్తికి కంటిమీద నిద్ర లేకుండా చేశాడు.

రుణపడి ఉంటామని, మీరిచ్చే పత్రాలపై ప్రజలు ఎందుకు సంతకం పెట్టాలో చెప్పండి. అందుకే ప్రజలకు విన్నవిస్తున్నా..ఎవరూ సంతకాలు పెట్టకండి. ప్రజల నుంచి ఇంతకుముందే డిజిటల్ సంతకాలు తీసుకొని వాటిని దుర్వినియోగం చేశారు. ప్రజలందరూ ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చింది.

ప్రజల్ని హింసించడమే ఈ ముఖ్యమంత్రికి ఆనందం. లక్షలకోట్ల దోపిడీయే ఇతని లక్ష్యం. ఇసుక, ఖనిజాలే ఇతని ఆహారం. భూములు ఇతని ఫలహారం, మద్యమే ఇతనికి మంచినీరు. ఇలాంటి నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకు పోతున్న వ్యక్తికి ప్రజలు రుణపడి ఉండాలా? జగన్‌ను చూస్తే ప్రజాస్వామ్యమే సిగ్గుపడుతుంది. రుణపడి ఉండటం కాదు జగన్. భరించలేని జగన్.. బైబై జగన్.. ఇదే మనందరి నినాదం కావాలని పిలుపు ఇచ్చారు.

- (మిగతా వివరాలు 4లో)

# జగన్ పెట్టిన కష్టాలు మరిచిపోకుండా.. కార్యకర్తలు మరింత కసితో పనిచేయాలి

## టీడీపీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి పెట్టిన కష్టాలు మరిచిపోకుండా టీడీపీ కార్యకర్తలు రానున్న కొద్ది నెలలు మరింత కసితో పని చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. పార్టీ 42 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేశామన్నారు. 42 సంవత్సరాల ప్రయాణం ఒకెత్తు.. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన ఒకెత్తు అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం టీడీపీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 45 రోజులపాటు బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కోటి ఇళ్లను సందర్శించేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ప్రభుత్వ తప్పుడు విధానాలను.. వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని.... సభలు పెట్టాలని కార్యకర్తలకు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను ఆకర్షించే విధంగా కార్యక్రమం నిర్వహించాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. ఇసుక సత్యాగ్రహం పేరుతో ఈ నెల 28 నుండి మూడు రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రపంచ నలుమూలా భక్తిభావం కలిగిన తిరుపతి పవిత్రతను జగన్‌రెడ్డి దెబ్బతీస్తున్నారన్నారని మండిపడ్డారు. టీటీడీ ఛైర్మన్‌గా అన్యమతస్తుడిని నియమించడాన్ని మించిన దుర్మార్గం ఏముంటుందన్నారు.

### జగన్ రెడ్డి పన్నే ప్రతి కుట్రనూ ఛేదించాం

దుర్మార్గుడు, మూర్ఖుడు, సైకో, మతి స్థిమితం లేని వ్యక్తికి అధికారం ఇస్తే పాలన ఎలా ఉంటుందో చూస్తున్నాం. రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండేందుకు జగన్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారు. వింత పోకడలతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారు. జగన్ రెడ్డి పన్నే ప్రతి కుట్రనూ ఛేదించాం.. నిలదొక్కుకున్నాం. అధికార పార్టీని కొంత మంది ప్రజలు వ్యతిరేకించడం సాధారణమే. కానీ జగన్ రెడ్డిని రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలూ జగన్ ఎప్పుడు దిగిపోతారా అని ఎదురు చూస్తున్నారు. రోడ్డెక్కితే కేసు పెట్టే పరిస్థితుల్లో చంద్రబాబు రోడ్డెక్కి ప్రజల్లో చైతన్యం నింపారు. ఇదేం ఖర్మ కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రజలందరినీ ఎదురించే ధైర్యం కల్పించాం. టీడీపీ అధికాంరలోకి వస్తే సంక్షేమ పథకాలు ఎత్తేస్తారంటూ చీప్ పాలిటిక్స్ కు దిగారు. ఆ పిల్ల బచ్చాకి చెబుతున్నా సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుండి అని. తెలుగుదేశం పార్టీ వస్తే సంక్షేమం ఎలా ఉంటుందో.. అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తాం. భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పించడమే లక్ష్యంగా మహానాడులో మినీ మేనిఫెస్టో ప్రకటించాం. ప్రజాస్వామ్య దేశంలో ఈ స్థాయిలో అప్పులు చేసిన ముఖ్యమంత్రి ఎవరూ లేరు. నాలుగున్నర సంవత్సరాల్లో రూ.60వేల కోట్ల భారం మోపారు. వర్షాకాలంలో కూడా గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 10-12 గంటలు కోత పెడుతున్నారు. పవర్ హాలిడేలు, క్రాప్ హాలిడేలు ప్రకటించి వ్యవస్థల్ని నాశనం చేశారు. నిత్యావసరాలు, పెట్రోల్ డీజిల్ సహా అన్ని ధరలూ పెంచి ప్రజలపై బాదుడుకు సిద్ధమయ్యారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

### తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారు

ప్రపంచ నలుమూలా భక్తిభావం కలిగిన తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారు. టీటీడీ ఛైర్మన్‌గా అన్యమతస్తుడిని నియమించడాన్ని మించిన దుర్మార్గం ఏముంటుంది? పదవులిచ్చుకోవడంలో తప్పు లేదు.. కానీ హైందవ ధర్మాన్ని మంటగలపడాన్ని ప్రశ్నిస్తున్నాం. టీటీడీ సభ్యుల్లో చాలా మందిపై తీవ్రమైన కేసులున్నాయి. టీటీడీ సభ్యుడిగా నియమించిన శరత్ చంద్రారెడ్డి అనే వ్యక్తిపై సీబీఐ కేసు కనిపించలేదా? నాలుగేళ్లలో ఇసుకలో రూ.40 వేల కోట్లు దోచేశారు. మూడు రోజుల పాటు ఇసుక సత్యాగ్రహం చేపట్టబోతున్నామని అచ్చెన్నాయుడు చెప్పారు.

### లోకేశ్‌కు శుభాకాంక్షలు

యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనం. నడవగలడా.. నడవనిస్తామా.. తడాఖా చూస్తామని ఎంతో మంది బెదిరించారు. కానీ నేడు పాదయాత్రను చూసి వైసీపీ నేతలు ఇళ్ల నుండి బయటకు రావడానికి వణుకుతున్నారు. స్వతంత్ర దేశంలో ఎక్కడా లేని విధంగా.. ఒక పార్టీ కార్యక్రమాన్ని అడ్డుకోడానికి కుట్ర చేస్తున్నాడు. రెచ్చగొట్టే చర్యలకు దిగిన వారిని వదిలి.. టీడీపీ నేతలపై అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. 200 రోజుల పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు యువనేత లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అదే సమయంలో సంఘీభావంగా పార్టీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో 3 కి.మీల పాదయాత్ర చేయాల్సిందిగా అచ్చెన్నాయుడు సూచించారు.

### నష్టపోయిన వారిని ఏకం చేద్దాం, భరోసా ఇద్దాం

జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఏకం చేద్దాం. వారికి భరోసాగా నిలుద్దాం. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 45 రోజుల పాటు దిగ్విజయంగా చేద్దాం. రాష్ట్రంలోని కోటిన్నర కుటుంబాలను కలుద్దాం.. వారి సమస్యలకు మనం భరోసాగా నిలుద్దాం. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలి. ప్రతీ 5 వేలు జనాభా ఒక యూనిట్‌గా ఒక సమావేశం పెట్టాలని నిర్ణయించాం. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 10 కమ్యూనిటీ అవుట్ రీచ్ సమావేశాలు ఏర్పాటు చేస్తాం. సామాజిక వర్గాల వారీగా సమావేశాలు పెట్టి ఆయా వర్గాలకు పార్టీని చేరువ చేస్తాం. 45 రోజుల కమ్యూనిటీ అవుట్ రీచ్ ప్రోగ్రాంలలో భాగంగా జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు 30 నియోజకవర్గాలలో పర్యటిస్తారు. ఇంతకుముందు బాదుడే-బాదుడే, ఇదేం ఖర్మ, భవిష్యత్తుకు గ్యాంరెంటీ కార్యక్రమాలకు వెళ్లని నియోజకవర్గాలలో చంద్రబాబు పర్యటిస్తారు. రాయలసీమ నుంచి పర్యటన ప్రారంభిస్తారు.

### వైకాపా నీచ రాజకీయాలు

వాలంటీర్ల సహాయంతో తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు. దొంగే దొంగ, దొంగ అన్నట్లు అధికారపార్టీ వైకాపా ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం ఆరోపణలు చేస్తోంది. తెదేపావారు వైకాపా ఓట్లు తొలగిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 28 న చంద్రబాబునాయుడు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అధికారపార్టీ ఓట్ల అక్రమాలపై పిర్యాదు చేస్తారు. దీనికి పోటీగా వైకాపా వారు కూడా ఎన్నికల సంఘాన్ని కలిసి తప్పుడు పిర్యాదులు చేయాలని చూస్తున్నారు. వైకాపా వారు అధికారాన్ని చేతిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ వారు ఓట్లు తొలగిస్తున్నారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. ఇది వైకాపా నీచ రాజకీయాలకు పరాకాష్ట. జగన్ రెడ్డి అవ లక్షణాలను ఇతరులకు రుద్దడమే ఆయన నైజం, స్వభావం. గన్నవరం, నూజివీడులలో యువగళం పాదయాత్రపై వైకాపా వారే దాడులు చేసి తెదేపా వారిపై కేసులు పెట్టారు. కేసులకు బయపడాల్సిన అవసరం లేదు. నాలుగున్నరేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఈ కొద్ది నెలలు కూడా కష్టపడదాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ మీకు అండగా ఉంటుంది. ఇసుక సత్యాగ్రహం, యువగళం పాదయాత్రకు సంఘీభావం, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని అచ్చెన్నాయుడు కోరారు.

# భవిష్యత్తుకు బాబు గ్యారెంటీతో జగన్ ఔట్

**- టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు ధీమా**

అమరావతి (చైతన్యరథం): చంద్రబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ సందేశాన్ని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళితే వైసీపీ ఓటమి తథ్యమని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు తెలిపారు. నిన్న జరిగిన తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన సెప్టెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు పార్టీ చేపట్టనున్న ప్రచార అంశాలను వివరించారు. మహాశక్తి పథకం వివరాలను తన నియోజకవర్గమైన పాలకొల్లులో విస్తృతంగా ప్రచారం చేయడం వలన నెలరోజుల్లో తెదేపా మద్దతు 5 శాతం పెరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు ఈ ప్రచారాన్ని ఉధృతంగా చేస్తే, 10శాతం పైగా ఓటర్ల మద్ధతు తెదేపాకు అదనంగా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచారాన్ని బూత్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో చేపట్టవలసిన విధి విధానాలను రామానాయుడు విపులంగా వివరించారు. బూత్ స్థాయిలో రోజూ పది కుటుంబాలను కలిసి భవిష్యత్తుకి గ్యారెంటీ పథకం కింద ఒక్కో కుటుంబానికి లభించే లబ్ధి వివరాలను వారికి వివరించి ఆ మేరకు రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. అసెంబ్లీ స్థాయిలో ప్రతి యూనిట్లో ప్రజావేదిక పేరిట వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రభావశీల వ్యక్తులు, ఇతరులతో 50 నుంచి 60 సభలను ఈ 45 రోజుల్లో నిర్వహించాలని తెలిపారు.

# భవిష్యత్ గ్యారెంటీకి చంద్రబాబు సంతకం





- 2 వ పేజీ తరువాయి..

ఇండియా టుడే - సీఓటర్ సర్వే చూశాక ఇతను ఎన్ని దొంగసర్వేలు చేయించినా ఆరునెలల్లో ఇంటికెళ్లడం ఖాయం. ఇతను వస్తే ఈ రాష్ట్రం ఏమవుతుందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ఇప్పటికే చాలా దారుణాలు జరిగాయి. మెడపై కత్తి పెట్టి ప్రజల ఆస్తులు రాయించుకుంటున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తిరుమల పవిత్రత మంటగలుపుతున్నారు

చివరకు వీళ్ల స్వలాభం కోసం వేంకటేశ్వరస్వామిని అప్రదిష్ట పాలు చేస్తున్నారు. తిరుమల పవిత్రతను మంట గలుపుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో నేరాన్ని ఒప్పుకున్న వ్యక్తిని టీటీడీ సభ్యుడిగా నియమిస్తారా? నీ స్వార్థం కోసం మతాన్ని, ప్రజల విశ్వాసాన్ని కాలరాస్తావా? బాబాయ్‌ని చంపి, వేరే వాళ్లపై నెట్టేసిన వ్యక్తి, తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి రాష్ట్రాన్ని కాపాడతాడా అని చంద్రబాబు ప్రశ్నించారు.

### మనం వస్తే ప్రజలకు ఏం చేస్తామో చెప్పాలి

నాలుగున్నరేళ్లలో జరిగిన దోపిడీ, అన్యాయం, విధ్వంసంతో పాటు, మనం వస్తే ప్రజలకు ఏం చేస్తామో కూడా చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి తెలియ చేయండి. తల్లికి వందనం, మహాశక్తి పథకాలతో మహిళల్ని చైతన్యవంతుల్ని చేయండి. టీడీపీ ప్రభుత్వం వస్తే 20లక్షల ఉద్యోగాలు వస్తాయని, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతి అందుతుందని చెప్పండి. నష్టపోయిన రైతులకు అండగా నిలవండి. రైతుని రాజుని చేసే బాధ్యత తెలుగుదేశానిదనే భరోసా ఇవ్వండి. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు ప్రత్యేక సబ్ ప్లాన్ అమలుచేస్తామని తెలియచేయాలని చంద్రబాబు సూచించారు. పీ-4 పాలసీ అమలుతో పేదల్ని సంపన్నుల్ని చేయాలన్న మన ఆలోచనల్ని ప్రజలతో పంచుకోండి. ప్రజలు ప్రభుత్వం, ప్రైవేట్, పార్టనర్ షిప్ (పీ-4) విధానంతో పేదల్ని పేదరికం నుంచి పైకి తీసుకొచ్చి, వారిని ధనికుల్ని చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని చెప్పండి. ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో మీరు భాగస్వాములు కావాలి. మా నేతలు, మా బృందాలు మీ వద్దకు వచ్చినప్పుడు మీ ఆలోచనలు వారికి చెప్పాలని ప్రజల్ని చంద్రబాబు కోరారు.

బాబు ష్యూరిటీ : భవిష్యత్తుకి గ్యారెంటీ, భవిష్యత్తుకి గ్యారెంటీ : బాబు భరోసా కార్యక్రమంలో భాగంగా మన నేతలు, కార్యకర్తలు ప్రతి వ్యక్తి మనసులోకి వెళ్లేలా పనిచేయాలి. తెలుగుదేశం పార్టీ అనుకుంటే సాధ్యం కానిది లేదు. 42 ఏళ్లుగా మనల్ని నడిపించి, గెలిపిస్తున్న గొప్ప కార్యకర్తలు మనకు ఉన్నారు. కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రం కోసం..ప్రజలకోసం మనం ఎంతో చేయాలి. ఇప్పటికే మీరు ఎన్నో కష్టాలు పడ్డారు. కార్యకర్తల కుటుంబాల్ని కాపాడుకుంటా. నా కార్యకర్తల జోలికి వచ్చిన వాళ్లను మమ్మల్ని పెట్టిన దానికంటే పదింతలు ఇబ్బంది పెడతాను. రౌడీయిజం..గూండాయిజాన్ని అణచివేసి, రాష్ట్రాన్ని కాపాడు కుంటా. రాజకీయ రౌడీల్ని తుదముట్టించే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# జగన్ బటన్‌కి పవర్ పోయింది..

(మొదటి పేజీ తరువాయి)

క్రాప్ హాలిడే ఉన్న రాష్ట్రం, ఆక్వా హాలిడే ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

**ఏపీ పరువుతీసిన జగన్!**

జగన్ ఏపీ పరువు తీశాడు. టీడీపీ ది సైకిల్ పాలన. సైకిల్ రెండు చక్రాల్లో వెనక చక్రం అభివృద్ధి, ముందు చక్రం సంక్షేమం. అభివృద్ధి తో వచ్చిన ఆదాయం తో రూ.200 పెన్షన్ రూ.2000 వేలు చేసాం. చంద్రన్న భీమా, పెళ్లి కానుక, పండుగ కానుకలు ఇచ్చాం. టీడీపీ హయాంలో కరెంట్ ఛార్జీలు, పన్నులు, ఆర్టీసి ఛార్జీలు పెంచలేదు. జగన్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థ ను నాశనం చేసాడు. పంచాయతీ డబ్బులు కాజేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల గౌరవం నిలబెడతాం. ముసునూరు కి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కొత్త రోడ్లు వేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చింతలపూడి ప్రాజెక్టు రెండేళ్ల లోనే పూర్తి చేస్తాం.

**నూజివీడు భూకబ్జాలపై సిట్ వేస్తాం**

ఇక్కడ ఎమ్మెల్యే కంటే ఆయన అబ్బాయి కేటు గాడు. భూకబ్జాలు, ఇసుక దోపిడీ, గ్రావెల్ దోపిడీ కి నూజివీడు ని కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నూజివీడులో జరిగిన భూకబ్జాలు ఇతర అరాచకాల పై సిట్ వేసి అవినీతి బయటపెడతాం. నేను జగన్ లా ముఖ్యమంత్రి ని కాల్చాలి, చెప్పుతో కొట్టాలి, రోడ్డు మీద కాల్చేయాలి అని రెచ్చగొట్టేలా మాట్లాడలేదు. మా తల్లిని అవమానించారు, పార్టీ కార్యాలయం పై దాడి చేశారు, మా ఇంటి పై దాడి చేశారు. అప్పుడు పోలీసులకు రెచ్చగొట్టే చర్యలు లా కనపడలేదు. నేను జగన్ చేసే సైకో పనులు చూసి సైకో అనడం తప్ప రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఏమి చెయ్యలేదు.

**జగన్ తినేది ఇసుక మాత్రమే**

జగన్ అన్నం తినడు...ఇసుక తింటాడు. రోజుకి ఇసుక లో మూడు కోట్లు తింటున్నాడు. టిడిపి హయాంలో ట్రాక్టర్ రూ.1500 ఉంటే ఇప్పుడు జగన్ పాలన లో రూ.5000 వేలు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక, సిమెంట్, ఐరెన్ ధరలు తగ్గిస్తాం. జగన్ పాదయాత్ర చేసినప్పుడు టీడీపీ రెచ్చగొట్టలేదు. ఆ దారిలో ఫ్లెక్సీలు కట్టి రెచ్చగొట్టే ప్రయత్నం చెయ్యలేదు, కార్యకర్తలు వెళ్లి అడ్డుకోలేదు. కేసులు పెట్టలేదు. లోకేష్ ని చూస్తే జగన్ కి ప్యాంటు తడుస్తుంది. అందుకే పాదయాత్ర అడ్డుకుంటున్నాడు. నా పై కేసులు పెడుతున్నాడు. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ కి టీడీపీ హయాంలో 700 పరిశ్రమల ను తీసుకొస్తే సైకో పాలన చూసి ఇతర రాష్ట్రాలకు పారిపోయారు.

**మహాశక్తి కార్యక్రమాన్ని అమలుచేస్తాం**

జగన్ పేదలకు ఉచితంగా ఇళ్లు కడతా అన్నాడు. ఇప్పుడు మీరే కట్టుకోండి అని చేతులు ఎత్తేసాడు. పేదలు ఎప్పటికీ పేదరికం లో ఉండాలి అనేది జగన్ కోరిక. 7లక్షలు అప్పు చేస్తే కానీ పేదలు సెంటు స్థలం లో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తాం. నూజివీడు లో టీడీపీ జెండా ఎగరేయండి. అభివృద్ధి బాధ్యత నాది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాన్ని అమలు చేస్తాం. అడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500, తల్లికి వందనం కింద పిల్లల చదువు కి రూ.15,000. ఇద్దరు పిల్లలు ఉంటే 30 వేలు. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తాం. యువత కు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఆటో



డ్రైవర్ల ను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్ల కి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ఇన్స్యూరెన్స్ ధరలు తగ్గేలా చేస్తాం. జగన్ పెంచిన పన్నులు తగ్గిస్తాం. వేధింపులు లేకుండా చేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తాం.

**సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ...**

జగన్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థ ను నాశనం చేసింది. సర్పంచ్లు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాం. పంచాయతీ నిధులు అన్ని జగన్ ప్రభుత్వం కాజేసింది. 14, 15 ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులు జగన్ పక్కదారి పట్టించారు. ప్రజలు అభివృద్ధి కోసం నిలదీస్తున్నారు. ఖజానా లో ఒక్క రూపాయి లేదు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మా గ్రామాన్ని అభివృద్ధి చెయ్యాలి. సర్పంచుల గౌరవం నిలబెట్టాలి.

**ముసునూరు గ్రామస్తులు మాట్లాడుతూ...**

గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చిన్న వర్షానికే ఇబ్బందులు పడుతున్నాం. చింతలపూడి ప్రాజెక్ట్ పూర్తికాక సాగునీరు అందడం లేదు. మా నియోజకవర్గంలో అభివృద్ధి లేదు మా శాసనసభ్యుడు అవినీతి ఎక్కువ అయ్యింది. సంక్షేమం కార్యక్రమాల్లో కులం, మతం చూడను అన్నాడు జగన్. కానీ ఇప్పుడు కులం, మతం, పార్టీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. గ్రామంలో ఇసుక దొరకని పరిస్థితి నెలకొంది. శాసనసభ్యుడు కనీసం గ్రామానికి రాడు. మా సమస్యలు పట్టించుకోడు. ఆటో నడుపుకునే వారికి 10 వేలు ఇస్తాను అని ఇన్స్యూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఛార్జీలు, ఫైన్లు విపరీతంగా పెంచి మమ్మల్ని జగన్ దోచుకుంటున్నాడు.

## పార్టీలు చూసి పెన్షన్లు ఇస్తున్నారు: పోతురెడ్డిపల్లి గ్రామస్తులు

నూజివీడు నియోజకవర్గం పోతురెడ్డిపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి, పిట్టలవారి పాలెం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలి. ఇవి పూర్తయితే మా గ్రామంలోని తాగు, సాగు నీటి సమస్య పరిష్కారమవుతుంది. టీడీపీ పాలనలో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణం వైసీపీ పాలనలో నిలిచిపోయాయి. మా గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలి. గ్రామంలో శ్మశానాలు ఆక్రమణకు గురయ్యాయి, వాటిని కాపాడాలి. గ్రామంలో అర్హులకు పెన్షన్లు పార్టీలు చూసి ఇస్తున్నారు..ఈ విధానాన్ని రద్దు చేయాలి.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు**

ముఖ్యమంత్రి జగన్ కు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ తాగు, సాగునీటి ప్రాజెక్టులపై లేదు. టిడిపి హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294కోట్లు ఖర్చుచేస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక నాలుగోవంతు ఖర్చుచేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చింతలపూడి ప్రాజెక్టు, పిట్టలవారిపాలెం వద్ద ఎత్తిపోతల నిర్మిస్తాం. గ్రామ ఎస్సీ కాలనీలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునరుద్ధరిస్తాం. ఎటువంటి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం.

## చిన్నపాటి జల్లులకే రోడ్లు జలమయం: కొర్లకుంట గ్రామస్తులు

నూజివీడు నియోజకవర్గం కొర్లకుంట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చిన్నపాటి జల్లులకే రోడ్లు జలమయమవుతున్నాయి. గ్రామంలోని గంగానమ్మ, అలివేలుమంగ, అక్కుపాటి కుంట, గోపాల చెరువులు కబ్జాకు గురయ్యాయి. చెరువులను రక్షించి రైతులకు సాగుకు అందుబాటులోకి తీసుకురావాలి. గ్రామంలోని శ్మశానాలను కూడా అధికారపార్టీ నేతలు ఆక్రమించారు. యాదవ కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేయాలి. చింతలపూడి ఎత్తిపోతల, పిట్టలవారిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేయాలి. గ్రామంలోని బీసీ, ఎస్సీలకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలి. గ్రామంలోని కోపరేటివ్ బ్యాంకులోని అవకతవకలు సరిచేయాలి.

**గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో వైసిపి దొంగలదెబ్బకు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు మాయమైపోతున్నాయి. సహజ వనరులతో పాటు శ్మశానాలను కూడా వైసీపీ నేతలు వదలడం లేదు. పంచాయతీ నిధులు రూ.9వేల కోట్లు దారిమళ్లించి గ్రామీణాభివృద్ధిని అటకెక్కించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం. వైసీపీ పాలనలో నిలిపివేసిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం. చెరువులను కబ్జాదారుల కోరల నుంచి విముక్తి కల్పించి అభివృద్ధి చేస్తాం. ఇల్లు లేని ప్రతివాడికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.







## బీసీ-ఏలోకి మార్చాలి: సగర సామాజికవర్గ ప్రతినిధులు

నూజివీడు నియోజకవర్గం కొర్లకుంట పంచాయితీ చెక్కపల్లి క్రాస్ వద్ద సగర సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా కులం ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడింది. మా సగర కులాన్ని బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి మార్చాలి. మా సామాజికవర్గంలో అత్యధికంగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. ఇసుక సెస్ పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో 2శాతం సగర కార్పొరేషన్ కు కేటాయించాలి. రోడ్లు, భవనాల కాంట్రాక్టుల్లో మూడోవంతు పనులను మాకు కేటాయించాలి. మా సామాజికవర్గానికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలి. ఉప్పర సోది, ఉప్పర మీటింగ్ అనే వ్యాఖ్యలపై నిషేధం విధించి మా ఆత్మగౌరవాన్ని కాపాడాలి. సగరులకు 50 ఏళ్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలి. రాజధాని ప్రాంతంలో సగర కులానికి కమ్యూనిటీ హాలు, స్కిల్ డెవలప్ మెంట్ సెంటరు ఏర్పాటు నిమిత్తం ఎకరం స్థలం కేటాయించాలి.

**పార్టీ పెద్దలతో చర్చిస్తాం**

బీసీలంటే వెన్నెముకలని చెప్పిన జగన్ నేడు బీసీల వెన్నుముకను విరగ్గొట్టాడు. కులానికొక కార్పొరేషన్ పెట్టి వాటిలో కుర్చీలు కూడా ఏర్పాటు చేయకుండా మోసం చేశాడు. కార్పొరేషన్ చైర్మన్లకు పదవులు అలంకారప్రాయమయ్యాయి..వీళ్లు తలెత్తుకోలేని పరిస్థితులు వచ్చాయి. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75,760కోట్లు జగన్ దారిమళ్లించి బీసీల నడ్డి విరిచాడు. టీడీపీ పాలనలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా రూ.964కోట్ల విలువైన పనిముట్లు 90శాతం సబ్సిడీపై అందించాం. సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించి బీసీల అభ్యున్నతికి కృషి చేశాం. మేం అధికారంలోకి వచ్చాక బీసీ కార్పొరేషన్ ను బలోపేతం చేస్తాం. బీసీలకు శాశ్వత క్యాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తాం. సగర సామాజికవర్గానికి జనాభా దామాషా ప్రకారం పదవులు, నిధులు కేటాయిస్తాం. బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి మార్చే అంశాన్ని పార్టీ పెద్దలతో చర్చిస్తాం. ఉప్పర సోది, ఉప్పర మీటింగ్ అనే పదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అమరావతిలో సగర కమ్యూనిటీహాలుకు స్థలం కేటాయింపును పరిశీలిస్తాం.

చైతన్యరథం

# 2600 కి.మీ.లకు చేరిన యువగళం పాదయాత్ర

- చింతలపూడి ఎత్తిపోతల పథకానికి యువనేత శిలాఫలకం
- నేడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించనున్న యువగళం



నూజివీడు: జనగళమే యువగళమై రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం సింహాద్రిపురం వద్ద 2600 కి.మీ.ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా చింతలపూడి ఎత్తిపోతల పథకానికి యువనేత నారా లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసి ఉమ్మడి కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లోని మెట్టప్రాంతాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. 195వరోజు యువగళం పాదయాత్ర నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో హోరెత్తింది. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు యువనేత లోకేష్ ను కలుసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ముసునూరు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్తులు గత నాలుగేళ్లుగా తాము పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు, దళితులు, సగరలు యువనేతను కలుసుకుని సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. పోతిరెడ్డిపల్లి నుంచి ప్రారంభమైన యువనేత పాదయాత్ర కొర్లగుంట మీదుగా సింహాద్రిపురం, చెక్కపల్లి క్రాస్, చిలుకానగర్, క్రాస్ ముసునూరు మీదుగా వలసపల్లి క్యాంప్ సైట్ కి చేరుకుంది. 195వరోజు యువనేత లోకేష్ 17.2 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2613 కి.మీ.ల మేర పూర్తయింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 8రోజులపాటు దుమ్మురేపిన యువగళం పాదయాత్ర ఆదివారం సాయంత్రం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.















## రైతులను ఆదుకోవాలి: ముసునూరు గ్రామస్తులు

గ్రామంలో 7 ఎకరాలు ఇళ్ల స్థలాలకు కేటాయించి లబ్ధిదారులను అధికారపార్టీ మోసం చేసింది. ఇళ్ల స్థలాలు కేటాయించకుండా వేధిస్తున్నారు. రైతులకు 9గంటలు ఉచిత కరెంటు సరఫరా చేయాలి. పంచాయతీల్లోని పీడబ్ల్యూఎస్ మోటార్లకు 24గంటలు కరెంటు ఇవ్వాలి. డ్రైనేజీలతో కూడిన సీసీరోడ్లు ఏర్పాటు చేయాలి. రైతులకు యంత్రపరికరాలు, డ్రిప్ అందించాలి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందేలా చూడాలి. కౌలురైతులకు రుణాలు ఇప్పించాలి. వ్యవసాయ గోడౌన్లు నిర్మించి రైతులను ఆదుకోవాలి. విద్యుత్ ఛార్జీలపై నియంత్రణ ఉండేలా చూడాలి.

### రైతు సంక్షేమానికి పెద్దపీట

జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే ప్రతి స్కీము వెనుక ఓ పెద్ద స్కాము ఉంటోంది. పేదలకు సెంటుపట్టాల పథకం నుండి రూ.7వేల కోట్లను జగన్ దోచేశాడు. పేదలకు స్థలాలు కేటాయించకుండా ప్రభుత్వమే ఇబ్బందులు పెట్టడం దుర్మార్గం. వైసీపీ పాలనలో అప్రకటిత కరెంటు కోతలతో రాష్ట్రమంతా చీకట్లు అలముకున్నాయి. వ్యవసాయానికి, పరిశ్రమలకు కరెంటు కోతలు శాపంగా మారాయి. రైతు ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉంది. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారాలతో వైసీపీ నేతలు రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తాం...పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. నాణ్యమైన ఉచిత కరెంటు అందించి రైతు జీవితాల్లో వెలుగులు నింపుతాం. సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తాం. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తాం. వ్యవసాయ గోడౌన్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. విద్యుత్ ఛార్జీలను అదుపులోకి తెస్తాం..సామాన్యులను ఆదుకుంటాం.

## సబ్సిడీ రుణాలు అందించి చేయూతనివ్వాలి: ముసునూరు గ్రామ దళితులు

మా కాలనీల్లో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీలు లేవు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించి చేయూతనివ్వాలి. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను పటిష్టంగా అమలు చేయాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి న్యాయం చేయాలి. దళిత మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలి. దళిత రైతులకు వ్యవసాయ పరికరాలు అందించి ఆదుకోవాలి. ఎస్సీ ఏరియాలో కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి. దళిత రైతుల పొలాల్లో ఉచిత బోర్లు వేయాలి. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో దళితులకు సమాన అవకాశాలు కల్పించాలి.

### సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులు అడుగడుగునా దగాపడుతున్నారు. దళిత సంక్షేమ పథకాలు 27 రద్దు చేసి అన్యాయం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా దళితుల భూమి విస్తీర్ణం తగ్గిపోయింది. పేద దళితుల ఉన్నత విద్యాభ్యాసం కోసం అమలుచేసిన అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని అడ్డగోలు నిబంధనలతో నిర్వీర్యం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలు చేయడం నిత్యకృత్యంగా మారింది. టీడీపీ అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఎస్సీ కాలనీల్లో పక్కా ఇళ్లు, డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక సదుపాయాలు, కళ్యాణమండపాలు, కమ్యూనిటీహాళ్లు నిర్మిస్తాం. ఎస్సీ, ఎస్టీ కమిషన్లను బలోపేతం చేస్తాం..దళితుల చేతుల్లో ఆయుధాల్లా మారుస్తాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం. దోషులను చట్టప్రకారం శిక్షిస్తాం.

చైతన్యరథం

# ఉమ్మడి కృష్ణా జిల్లాలో కేక పుట్టించిన యువగళం



- 6నియోజకవర్గాల్లో 8రోజులు, 113 కి.మీ.ల మేర సాగిన పాదయాత్ర
- అడుగడుగునా యువనేతకు జనం బ్రహ్మారథం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరైన ఉమ్మడి కృష్ణాజిల్లాలో జాతరను తలపిం చింది. 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8రోజులపాటు 113 కి.మీ.ల మేర సాగిన యువగళం పాదయాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. గుంటూరు జిల్లా నుంచి ప్రకాశం బ్యారేజిపై గుండా ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి ప్రవేశించే సమయంలో 19-8-2023న చరిత్రలో కనీవినీ ఎరుగనివిధంగా విజయవాడ ప్రజలు యువనే తను స్వాగతించారు. కృష్ణాజిల్లాలో తక్కువ రోజులు పాదయాత్ర చేసినప్పటికీ పార్టీ కేడర్‌లో నూతనోత్సాహా న్ని నింపింది. యువగళాన్ని నిలువరించేందుకు వైసిపి రాబంధులు చేసిన ప్రయత్నాలను పటాపంచలు చేస్తూ యువనేత లోకేష్ పాదయాత్ర నభూతో నభవిష్యత్ అన్న రీతిలో సాగింది. 22-8-2023న గన్నవరం సమీపంలోని అవుటపల్లిలో జరిగిన బహిరంగసభ యువగళానికే హైలైట్‌గా నిలచింది. కృష్ణాజిల్లాలో చీటికీమాటికీ తమ కుటుంబంపై వ్యక్తిగత విమర్శల దాడికి దిగుతున్న కొడాలి నాని, వల్లభనేని వంశీలకు యువనేత లోకేష్ తమదైన శైలిలో ఘాటైన పదజాలం తో సమాధానమిచ్చారు. నాలుగేళ్ల రాక్షసపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తూ సాగిన యువగళం పాదయాత్ర అధికారపార్టీలో అలజడి రేపింది. పాదయాత్ర గన్నవరం నియోజకవ ర్గంలో ప్రవేశించే సమయానికి యార్లగడ్డ వెంకట్రావు పార్టీలో చేరడం అక్కడ కేడర్‌కు సరికొత్త ఊపునిచ్చిం ది. జిల్లాలో పాదయాత్ర చేసిన 8రోజుల్లో 4రోజుల పాటు గన్నవరం నియోజకవర్గంలోనే కొనసాగడం, ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించడంతో రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. విజయవాడలో ఆటోనగర్ కార్మికులు, నూజివీడులో మామిడి రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావే శాల్లో ఆయావర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలు సుకున్న యువనేత అధికారంలోకి వచ్చాక అండగా నిలుస్తామని అభయమిచ్చారు. పాదయాత్ర దారిలో తనను కలిసి సమస్యలను విన్నవిస్తున్న వివిధ వర్గాల ప్రజలకు రాబోయే రోజుల్లో తామేం చేయగలమో స్పష్టంగా చెబుతూ మనోస్థయిర్యాన్ని నింపారు. పాద యాత్ర సందర్భంగా అభిమానులు, కార్యకర్తలను నిరా శపర్చకుండా ఓపిగ్గా ఫోటోలు దిగుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పాదయాత్రలో దాదాపు 15వేలమందితో యువనేత ఫోటోలు దిగారు. యువనేతతో దిగిన ఫోటోలను ఇందుకోసం నియమితులైన ప్రత్యేక సిబ్బంది అత్యాధునిక ట్రిమేజిక్ టెక్నాలజీతో అభిమానులకు చేరుస్తుండటంతో వారిలో ఆనందం నెలకొంది. ఉమ్మడి జిల్లాలో సాగిన 8రోజుల పాదయాత్రలో 203 మంది వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను రాత పూర్వకంగా యువనేతకు విన్నవించగా, వేలాదిప్రజలు తమ సమస్యలను నేరుగా యువనేతకు చెప్పుకున్నారు. పాదయాత్ర దారిలో తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటు అధికారపార్టీ వైఫల్యా లను ఎండగడుతూ యువనేత విసురిన సెల్ఫీచాలెంజ్ లకు అధికారపార్టీ ప్రజల్లో మంచిస్పందన లభించింది.

## గన్నవరం సభకు అనూహ్య స్పందన

గన్నవరం నియోజకవర్గం అవుటపల్లిలో 22-8-2023న నిర్వహించిన బహిరంగసభకు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ దాదాపు లక్షన్నర మంది హాజరు కావడం పార్టీశ్రేణులకు సంభ్రమాశ్చ ర్యాలకు గురిచేసింది. కృష్ణా జిల్లా వైసిపి కుక్కలు నేను జిల్లాలోకి అడుగుపెడితే ప్యాంట్లు తడుపుకుంటున్నా యంటూ యువనేత నారా లోకేష్ పదునైన వాగ్బాణాల తో విరుచుకుపడ్డారు. తన తల్లిని శాసనసభలో అవమానించిన కొడాలి నానిని రోడ్లపై కట్ డ్రాయర్ తో ఊరేగిస్తానంటూ యువనేత చేసిన ప్రసంగం కార్యకర్తల్లో జోష్ నింపింది. అదేవిధంగా గన్నవరంలో పిల్ల సైకో పీకింది ఏమి లేదు. పెద్ద సైకోని ఆదర్శంగా తీసుకొని దోచుకుంటున్నాడు. పిల్ల సైకో నువ్వు భయంతో బ్రతికే రోజులు దగ్గర్లో ఉన్నాయి. దేవాలయం లాంటి గన్నవరం పార్టీ కార్యాలయం పై దాడి చేసి తగలబెట్టాడు. గెలిపించిన క్యాడర్ పైనే కేసులు పెట్టించాడు. నీకు అధికారంలోకి రాగానే షాక్ ట్రీట్మెంట్ నేను ఇస్తా. గన్నవరం నుంచి విదేశాలకు పారిపోయినా నిన్ను వదిలిపెట్టనంటూ లోకేష్ చేసిన హెచ్చరి కలు ప్రత్యర్థి శిబిరంలో అలజడి రేపాయి.



## ఉమ్మడి కృష్ణా జిల్లాకు ఇచ్చిన హామీలు

- చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ నియోజకవర్గానికి అందజేస్తాం.
- తిరువూరు నియోజకవర్గ రైతాంగానికి జీవనాధారమైన పిట్టలవారి గూడెం ప్రాజెక్టును పూర్తిచేస్తాం.
- కాల్వల ఆధునీకరణ ద్వారా కృష్ణాడెల్టా చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి సాగునీరు అందిస్తాం.
- విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తాం.
- మూడేళ్లో రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం.
- ఎ.కొండూరులో ఇంటింటికీ సురక్షితమైన నీరు అందించి కిడ్నీ సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం. జిల్లా లో ప్రతి ఇంటికి వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం.
- సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.
- పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం.
- మామిడి, పత్తి, మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకుంటాం.
- పెడన చేనేత కార్మికులని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తాం.
- మచిలీపట్నం వాసుల చిరకాల స్వప్నం బందర్ పోర్టు పనులను పూర్తి చేస్తాం.
- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం. ఆటో కార్మికుల కోసం త్రాగునీరు, టాయిలెట్ లాంటి మౌలిక వసతులతో ఆటో స్టాండ్స్ ఏర్పాటు చేస్తాం. ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్యూరెన్స్, ఆటో ఇన్స్యూరెన్స్ అన్ని బోర్డు ద్వారా తక్కువ ధరకు అందిస్తాం.
- భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరి స్తాం, ప్రమాదంలో మృతిచెందిన కార్మికులను చంద్రన్న బీమా ద్వారా ఆదుకుంటాం.
- ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పి స్తాం. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారాలను ప్రోత్సహిస్తాం. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, చిరువ్యాపారులకు సబ్సిడీరుణాలు అందజేస్తాం.
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అపర కర్మలు నిర్వహిం చుకోవడం కోసం బ్రాహ్మణులకు ప్రత్యేక భవనాలు నిర్మిస్తాం. బ్రాహ్మణ కార్పొరేషన్‌ని మరింత బలోపేతం చేస్తాం. బ్రాహ్మణులని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తాం. అర్చకులకు గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం, గౌరవం ఇస్తాం.
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇతర రాష్ట్రాలతో పోటీ పడే ట్రాన్ పోర్టు వాహనాల పన్నులు తగ్గిస్తాం. టిడిపి అన్ని రాష్ట్రాల కంటే కనీసం రూపాయి తక్కువ పన్ను ఉండేలా చేస్తాం. పెట్రోల్, డీజిల్‌పై పన్ను తగ్గిస్తాం.
- విజయవాడ ఆటోనగర్‌లో వెంటనే కొత్త రోడ్లు వేస్తాం. ఆటో నగర్లు, ట్రాన్స్ పోర్ట్ రంగంపై ఆధారపడిన వారిని, కార్మికుల ను ఆదుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం.
- టీడీపీ అధికారంలోకి వచ్చాక విజయవాడలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు పునఃప్రారంభిస్తాం. వివాదాలను పరిష్కరించి 80అడుగుల రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం.
- టీడీపీ అధికారంలోకి రాగానే గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతులకు రాజధానిలో ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తాం. రైతులకు ఇవ్వాల్సిన కౌలు మొత్తాన్ని వడ్డీతో సహా అందజేస్తాం.
- టీడీపీ అధికారంలోకి వచ్చాక కోనాయి చెరువుకు గోదావరి నీటిని మళ్లించి తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.
- గన్నవరం శివార్లలో డంపింగ్ యార్డు ఏర్పాటుచేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగిస్తాం.
- గన్నవరం ఊరచెరువును బాగుచేసి మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతాం.
- పోలవరం కుడికాల్వ నిర్వాసిత రైతులకు పరిహారం అందజేస్తాం. చెరువులకు నీరు అందించేందుకు గ్రామాల వద్ద స్లూయిస్‌లు ఏర్పాటు చేస్తాం. బాపులపాడు మండలంలో తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి నీరు అందిస్తాం.
- అంపాపురంలోని ఏలూరు కాలువకు పోలవరం కాలువను అనుసంధానం చేస్తాం.
- నూజివీడు ప్రాంతంలో ఉన్న రీసెర్చ్ సెంటర్‌ని బలోపేతం చేస్తాం. మామిడి అమ్మకానికి మార్కెట్ లింక్ చేస్తాం. పెద్ద సంస్థలతో డైరెక్ట్‌గా ఒప్పందం చేసుకొని రైతుకి లబ్ధి జరిగేలా చూస్తాం. మామిడి పంటకి మెరుగైన ఇన్స్యూరెన్స్ పథకం అమలు అమలు చేస్తాం.
- నూజివీడు, తిరువూరు, మైలవరం మామిడి రైతులకి లాభం వచ్చేలా స్థానికంగా మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, రైపినింగ్ ఛాంబర్స్ ఏర్పాటు చేస్తాం. నూజివీడు ప్రాంతంలో జ్యూస్ ఫ్యాక్టరీల ఏర్పాటుకి కృషి చేస్తాం.







### ఉమ్మడి జిల్లాల వారీగా యువగళం పాదయాత్ర వివరాలు:

చిత్తూరు - 14 నియోజకవర్గాలు - 45 రోజులు - 577 కి.మీ.

అనంతపురం - 9 నియోజకవర్గాలు - 23రోజులు - 303 కి.మీ.

కర్నూలు - 14 నియోజకవర్గాలు - 40రోజులు - 507 కి.మీ.

కడప - 7 నియోజకవర్గాలు - 16రోజులు - 200 కి.మీ.

నెల్లూరు - 10 నియోజకవర్గాలు - 31రోజులు - 459 కి.మీ.

ప్రకాశం - 8 నియోజకవర్గాలు - 17రోజులు - 220 కి.మీ.

గుంటూరు - 7 నియోజకవర్గాలు - 16రోజులు - 236 కి.మీ.

కృష్ణా జిల్లా - 6 నియోజకవర్గాలు - 8రోజులు - 113 కి.మీ.లు

మొత్తం - 75 నియోజకవర్గాలు - 196రోజులు - 2615 కి.మీ.

చైతన్యరథం

## కక్షగట్టిన జగన్‌రెడ్డి!

# వెంకన్న స్వామీ.. నీ కొండకు నీవే రక్ష!



శరత్ చంద్రారెడ్డి





ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల కొండపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కక్ష గట్టికట్టుగా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఏరికోరి నాస్తికులను, క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్న వారిని తిరుమల, తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ఛైర్మన్లుగా నియమిస్తున్న జగన్ రెడ్డి, ఇప్పుడు టీటీడీ బోర్డును సైతం నేరారోపణలు ఎదుర్కొంటున్న వారితో నింపేశారు. అత్యంత దుర్మార్గంగా టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా వాడుకుంటున్నారు. ఎవరేమనుకున్నా, ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకునేదే లేదన్నట్లుగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లొచ్చిన శరత్ చంద్రారెడ్డిని టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమించారు. కోట్ల రూపాయిల అవినీతి చేసి జైల్లో ఊచలు లెక్కపెట్టడమే శరత్‌చంద్రారెడ్డికి ఉన్న అర్హతా? క్విడ్ ప్రోకో, స్కామ్‌లు, భూ కబ్జాలు, మర్డర్లు చేసి డోర్ డెలివరీలు చేసిన వారినే జగన్ రెడ్డి అందలం ఎక్కిస్తాడని ఈ చర్యతో మరోసారి స్పష్టమైంది. టీటీడీ బోర్డు మెంబర్ గా శరత్ చంద్రారెడ్డి నియామకం కేవలం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే కాదు సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామిని అవమానించడమే. హిందువులు, హిందూ దేవాలయాలంటే ముఖ్యమంత్రికి ఎందుకంత చులకన భావం? అదే విధంగా అనేక కేసులు ఉన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభానును టీటీడీ సభ్యుడిగా నియమించి తన హిందూ వ్యతిరేకతను జగన్‌రెడ్డి చాటుకున్నారు. అదే విధంగా ఎంపీఐ ఛైర్మన్‌గా ఉండి, కుంభకోణాలకు పాల్పడి దోషిగా తేలి పదవి కోల్పోయిన కేతన్ దేశాయ్‌కి టీటీడీ సభ్యత్వం కట్టబెట్టారు. టీటీడీ సభ్యుడిగా నియమితుడైన మరో వ్యక్తి విశ్వనాథ్ రెడ్డి.. ముఖ్యమంత్రి సతీమణి భారతీరెడ్డికి అనుచరుడు. ఇతను బెంగళూరులో జగన్ రెడ్డి ప్యాలెస్‌కు, అవినీతికి కాపలాదారుడుగా వ్యవహరిస్తుంటాడు. మరో సభ్యుడు మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామిపై కోల్డ్ స్టోరేజీని కబ్జా చేసిన ఆరోపణలున్నాయి.

**ఎమ్మెల్యే సామినేని ఉదయభాను చరిత్ర చూస్తే...**

అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగ్గయ్యపేట వైసీపీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వందల కోట్లు కొల్లగొట్టాడు. ఆయన కుమారుడు వెంకటకృష్ణప్రసాద్ గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై చేయి చేసుకుని, కాలితో తన్నిన వైసీపీ కేసులో అతడికి వెంకటకృష్ణప్రసాద్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఎమ్మెల్యే తనయుడిపై ఐపీసీ సెక్షన్లు 332, 353, 506 కింద కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు.

1. జగ్గయ్యపేట శాసనసభ్యుడు సామినేని ఉదయభాను కుమారుడు ప్రశాంత్ బాబు జగ్గయ్యపేట పట్టణం రామాపురం అడ్డరోడ్డు తెలంగాణ బోర్డర్ వద్ద గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడితే సీఎంఓ ఆఫీస్ నుంచి వారి తండ్రి కొడుకును ఫోన్ చేయించి కేసు లేకుండా తీయించుకున్నారు.

2. సామినేని ఉదయభాను సతీమణి (సామినేని విమలా భాను) జగ్గయ్యపేట నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ కొన్ని కోట్ల రూపాయలు దండుకున్నారు.

3. సామినేని ఉదయభాను వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ (గోపి) అక్రమ మద్యం తరలిస్తూ ఆంధ్ర తెలంగాణ బోర్డర్ వద్ద పట్టుబడితే కేసు నమోదు చేయడం కూడా జరిగినది.

4. సామినేని ఉదయభానుకు స్వయాన వియ్యంకుడు (మారెళ్ళ పుల్లారెడ్డి) వారు చేస్తున్న అక్రమాలు ప్రశ్నిస్తున్నందుకు లంకెల మల్లారెడ్డి అనే యువకుడిని దారుణంగా హత్య చేపించారు.

5. ఉదయభాను అనుచరుల ద్వారా నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందా చేయించి వారి నుంచి పెద్ద మొత్తంలో దండుకుంటు సొమ్ము చేసుకుంటున్నాడు.

6. సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను జగ్గయ్యపేట పట్టణ రైతు బజార్లో ప్రతి కౌంటర్ కి డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని వారి పార్టీ మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్న బహిర్గతం చేసి ప్రెస్ మీట్ పెట్టిన విషయం అందరికీ తెలుసు.

7. నియోజకవర్గంలో ఏ పని చేయాలి అన్న వీరికి కప్పం కట్టాల్సిందే. గుట్కా కాంట్రాక్టులు ఇతర ఏ పనులు చేసిన వీరికి కమిషన్ చెల్లించాల్సిందే.

8. వీరి అవినీతి గురించి ఎవరైనా ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురి చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య.

9. మొన్న జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ ఎన్నికలలో అక్రమంగా కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీ గెలిచిన కౌన్సిలర్లు కూడా వారి ఖాతాలో వేసుకున్న ఘనత సామినేని ఉదయభానుకి దక్కింది.

**ఉదయభానుపై ఉన్న కేసుల వివరాలు..**

1) ఎఫ్ఐఆర్ నెం: 97-2019, చిల్లకల్లు పోలీసుస్టేషన్, కృష్ణాజిల్లా, 41, 188, 171, 34 సెక్షన్ల కింద కేసులు
2) ఎఫ్ఐఆర్ నెం: 198-2018, వత్సవాయి పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా,341, 143, 149 సెక్షన్ల కింద కేసులు
3) ఎఫ్ఐఆర్ నెం:182-2018, వత్సవాయి పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 341, 143, 149 సెక్షన్ల కింద కేసులు
4) ఎఫ్ఐఆర్ నెం:134-2018, జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 342, 384, 365, 506, 34 సెక్షన్ల కింద కేసులు
5) ఎఫ్ఐఆర్ నెం:133-2018 జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్, తరువాత కేసును నందిగామ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు.
6) ఎఫ్ఐఆర్ నెం:605-2017, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 341, 188, 34 సెక్షన్ల కింద కేసులు
7) ఎఫ్ఐఆర్ నెం:275-2017, చిల్లకల్లు పోలీసుస్టేషన్, కృష్ణాజిల్లా, 341, 188, 34 సెక్షన్ల కింద కేసులు
8) ఎఫ్ఐఆర్ నెం:57-2017నందిగామ పోలీస్ స్టేషన్,కృష్ణాజిల్లా 353, 506, 34 సెక్షన్ల కింద కేసులు
9) ఎఫ్ఐఆర్ నెం:17-2017 కంచికచర్ల పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 500, 504, 341, 505(2), 34 సెక్షన్ల కింద కేసులు
10) ఎఫ్ఐఆర్ నెం:11-2017,చందర్లపాడు పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 500, 341, 504, 502(2), 34 సెక్షన్ల కింద కేసులు
11) ఎఫ్ఐఆర్ నెం:9-2017,వీరులపాడు పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 341, 500, 504, 505(2), 34 సెక్షన్ల కింద కేసులు
12)ఎఫ్ఐఆర్ నెం:8-2017,వీరులపాడు పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 341,500,504,505(2),34 సెక్షన్ల కింద కేసులు
13)ఎఫ్ఐఆర్ నెం:111-2016,వీరులపాడు పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 341, 143, 290, 149 సెక్షన్ల కింద కేసులు
14)ఎఫ్ఐఆర్ నెం:21-2015, జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్, కృష్ణాజిల్లా, 143, 341, 353,188, 149 సెక్షన్ల కింద కేసులు
15)ఎఫ్ఐఆర్‌సీసీ నెం:57-2019, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నందిగామ, కృష్ణాజిల్లా, 342. 384,365,506,34 సెక్షన్ల కింద కేసులు
16)ఎఫ్ఐఆర్‌సీసీ నెం:495-2018, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా, 143, 341, 188, 149 సెక్షన్ల కింద కేసులు
17) ఎఫ్ఐఆర్‌సీసీ నెం: 164-2018అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నందిగామ, కృష్ణాజిల్లా, 341, 188, 34 సెక్షన్ల కింద కేసులు
18) ఎఫ్ఐఆర్‌సీసీ నెం:6-2018,అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా, 145, 341, 188, 34 సెక్షన్ల కింద కేసులు

**ఇక శరత్ చంద్రారెడ్డి విషయానికి వస్తే..**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కేసులో శరత్‌చంద్రారెడ్డి నిందితుడుగా ఉన్నారు. వివిధ సంస్థలు, వ్యక్తులతో సిండికేట్ ఏర్పాటు చేసుకొని అవినీతి మార్గంలో సొమ్ము కూడగట్టుకొని ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారన్న అభియోగాలపై శరత్‌చంద్రారెడ్డిని జైలుకి కూడా వెళ్లి వచ్చారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో లైసెన్సులు మంజూరు చేసిన 32 రిటైల్ జోన్లలో సింహభాగం శరత్ చంద్రారెడ్డివేనని సీబీఐ తెలిపింది. ఆయనకు చెందిన అవంతికా కాంట్రాక్టర్స్ లిమిటెడ్, ట్రైడెంట్ కెమ్‌ఫర్ లిమిటెడ్, ఆర్గానోమిక్స్ ఎకో సిస్టమ్స్ ఢిల్లీలోని మద్యం జోన్లలో ఐదు జోన్లను దక్కించుకున్నాయి. ఈ కేసులో సీబీఐ అరెస్టు చేయటంతో ఆయన జైలుకు వెళ్లాడు. తరువాత బెయిల్‌పై బయటకు వచ్చి అప్రూవర్‌గా మారాడు. వైసీపీలో కీలక నేత, జగన్ రెడ్డితో పాటు పలు ఆర్థిక నేరాల్లో ఏ-2 గా ఉన్న విజయసాయిరెడ్డి అల్లుడికి శరత్‌చంద్రారెడ్డి సోదరుడు కావటమే ఆయనకు ఉన్న అర్హత.

## వైసీపీ ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం

**టీడీపీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమావేశంలో నిర్ణయం**

అమరావతి: వైసీపీ ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సూచించారు. ఆయన అధ్యక్షతన, ఆయన నివాసంలో శనివారం ఉదయం టీడీపీ రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, జగన్ రెడ్డి అవినీతి తారాస్థాయికి చేరిందని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి అవినీతిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి ఎండగట్టాలని సమావేశంలో నిర్ణయించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి రాక్షస పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి రావు, తెలుగుదేశం మానవ వనరుల విభాగం కోఆర్డినేటర్ టీ రామాంజనేయులు, తోపూరి గంగాధర్, అంకయ్య చౌదరి, ఎన్ విజయ్ కుమార్, వీర వెంకట గురుమూర్తి, గాజుల ఆదెన్న, పాలడుగు వినీల, అనలిస్టులు గుమ్మడి ప్రభాకర్, వున్నం నాగరాజు, పీ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో చర్చించారు.



చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేత, వన్నెకుల క్షత్రియ రాష్ట్ర నాయకులు సి.ఆర్. రాజన్ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.



టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ఓ.వి రమణ



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు పలువురు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. రాజంపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోలి వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గానికి చెందిన 10 మంది నాయకులు టీడీపీలో చేరారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెంగల్ రాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్నాలెడ్జ్ మెంట్ రసీదుతో బెదిరింపు రాజకీయాలు!

మీరు నాకు రుణపడ్డారు.నాకు విధేయులుగా ఉండండి. నా రుణం తీర్చుకోండి అంటూ సీఎం జగన్ రెడ్డి హుకుం జారీ చేయబోతున్నట్లు సమాచారం. సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన సొంత డబ్బులతో అమలు చేస్తున్నారా?జనం పన్నులు కట్టిన డబ్బులు జగన్ జాగీర్ అనుకొంటు న్నారా? సంక్షేమ పథకాలు కావాలని జనం అడిగారా? గద్దెనెక్కడం కోసం నవరత్నాలతో ఉద్ధరిస్తానంటూ ప్రజ లకు హామీ ఇస్తే నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారు. అది మరచి పోయి నేను మిమ్మల్ని ఉద్ధరించాను మీరు నాకు రుణపడి ఉన్నారని లిఖిత పూర్వక ఆమోద పత్రాలు తీసుకోవడం ఏమిటి?నియంతల పాలనలో కూడా ఇలాంటి హుకుం జారీ చేసి ఎరుగుదురా? పేదలకు పేలాలు పంచి దూలాలు దోచుకొంటున్న జగన్ రెడ్డికి ప్రజలు రుణపడి వుండటం ఏమిటి? అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజాప్రయోజనాలు బలి పెట్టి భూములు, కొండలు, గనులు, ఇసుక మింగిన ఘనుడుకి జనం ఇంకా రుణపడి ఉండాలా? ధనదాహం తీరలేదా? మీరు రుణపడి వున్నారని అడగడానికి సిగ్గు అనిపించడంలేదా? ఏమి ఉద్ధరించారని మీకు రుణపడి ఉండాలి? గతంలో రాష్ట్రాన్నిఎందరో ఉద్దండు లు రాష్ట్రాన్ని అద్భుతంగా పరిపాలించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు.వారెవ్వరూ ఇటువంటి కురచ బుద్ధితో వ్యవహరించలేదు. జనం డబ్బులు జనానికే పంచుతూ నాకు మీరు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని రసీదులుపై సంతకాలు చేయించు కోవడం జగన్ అహంకారానికి నిదర్శనం. గతంలోపాలించిన ముఖ్యమంత్రులు ఈ విధమైన సంక్షేమ పథకాలు అమలు చేసాం, ఈ విధమైన అభివృద్ధి చేసాం మమల్ని గుర్తించి ఆదరించి గెలిపించండి అంటూ ప్రజలకు బహిరంగ లేఖ రాసేవారు.ఈ విధంగా ఎల్లప్పుడూ మీకు రుణపడి వుంటాను అని రశీదు పంపించి పథకా లు పొందిన లబ్ధిదారుల సంతకాలు తీసుకోలేదు. అదృష్టం అందలం ఎక్కిస్తే బుద్ధి బురదలోకి లాగిందని పిదప బుద్ధులని మన పెద్దలు సామెతలు చెప్పేవారు.ఆ విధంగానే బుద్ధి హీనుడైన వివేచన లేని మనిషి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ప్రజలు సిగ్గు పడుతున్నారు. ప్రపంచ జ్ఞానం,ఇంగిత జ్ఞానం ఏవి లేని వ్యక్తి పాలనలో ప్రజలు మగ్గి పోతున్నారు.ఇటువంటి పాలకుడు అవసరమా? పాలకుడిగా అర్హత లేక పోయినా చెప్పిన అబద్ధాలు నమ్మి ఓట్లేసి గెలిపించి అందలం ఎక్కించిన ప్రజలను రాసి రంపాన పెడుతు న్నాప్రజలు ఇంకా రుణపడి వుండాలని హుకుం జారీ చెయ్యడం నియంత పాలనకు నిదర్శనం. గతంలో పాలించిన ముఖ్యమంత్రులు ఈ విధంగానే వ్యవహ రించారా అని ప్రజలు కూడా తెలుసుకోవాలి.

సంక్షేమ పథకాల అమలు విషయంలో అన్ని కొర్రీలు, కోతలే. పాత పథకాలకే పేర్లు మార్చి తామే కొత్తగా ప్రవేశపెట్టినట్టు గొప్పలు దప్పు కొట్టు కొంటు న్నారు. రాజ్యాంగ నిబంధనలు ఉల్లంగించి కంపెనీలు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి ఎడా,పెడా అప్పులు చెయ్యడం, ప్రజలపై విపరీతంగా పన్నులు వేసి అభివృద్ధిని అటకెక్కించి బటన్ నొక్కుతూ మభ్య పెట్టడాన్ని ప్రజలు గుర్తించారని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసే సరికొత్త నాటకానికి శ్రీకారం చుడుతున్నారు.మీకు ఫలానా పథకం కింద ఇంత లబ్ధి చేకూరింది. దేవుని దయ,మీ చల్లని దీవెనలు మంచి చేసే మన ప్రభుత్వం మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, నా కుటుంబానికి జగన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా అక్షరాలా ఇంత మొత్తం లబ్ధి చేకూరినందుకు సంతోషిస్తున్నాను అని తెలపడంలో తప్పులేదు.అలా కాకుండా గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు ఈ ప్రభుత్వానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని సియం జగన్ సంతకంతో కూడిన రశీదును ముద్రించడం. ముద్రించిన రసీదును ఇంటింటికీ పంచి పెట్టి ఆ రసీదు తమకు అందినట్లుగా లబ్ధిదారులు రశీదుపై సంతకం చేయాలనడం, ఎల్లప్పుడూ రుణపడి ఉండేలా ప్రజలను బలవంతంగా బెదిరించి ఒప్పించాలని ప్రయత్నించడం కాదా?ఫలానా ప్రభుత్వ పథకం ద్వారా మీకు ఇంత లబ్ధి చేకూరింది అని ప్రజలకు చెప్పడం కొత్తేమీ కాదు. జగన్ రెడ్డి ఇంటింటికి పంపే రసీదులో నాలుగున్నరేళ్లలో చేసిన అప్పులు,ప్రజల ఒక్కొక్కరి తలపై వేసిన అప్పుల భారం కూడా చేర్చి అప్పుల వివరాలు లబ్ధి దారులకు తెలపండి.

ఆధునిక రాజకీయాల్లో, అత్యాధునికతను సంతరి ంచుకున్న నయా హిట్లర్ ముస్సోలియన్ కలగలిసిన వ్యక్తి జగన్. ఆయన సొంత జేబు నుంచో, సొంతంగా ఏర్పాటు చేసిన ట్రస్టు నుంచో సహాయం చేసిన వారు కూడా ఈ విధంగా మీరు నాకు ఎల్లప్పుడూ రుణ పడి ఉండాలని ఎవ్వరూ ఆశించరు. అలా అని ఎవ్వరు అడగరు కూడా. సియం జగన్ రెడ్డి ప్రజలకు తన సొంత జేబులో డబ్బులేం పంచడంలేదు. పథకాల కోసం ఖర్చు చేస్తున్నది పన్నుల రూపంలో ప్రజలు కట్టే డబ్బులే. జగన్ పంచి పెట్టె డబ్బులు ఆయన జాగీర్ కాదు. అంతే కాదు రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడుతూ ఎప్పటికప్పుడు లక్షల కోట్లు అప్పులు తెచ్చా రు. ఇందులో జగన్ రెడ్డి ఘనత ఏముంది? బటన్లు నొక్కడానికి, అప్పులు తెచ్చి పంచడానికి ముఖ్యమంత్రి అవసరమా? జగన్ ప్రభుత్వం ఇష్టానుసారం తెస్తున్న అప్పులను తీర్చాల్సింది ప్రజలు కట్టే పన్నుల ద్వారానే తప్ప, జగన్ ఇంట్లో నుంచి డబ్బులు తెచ్చి అప్పులు తీర్చరు. జగన్ రెడ్డి నిర్ణయాలలో అణువణువునా స్వార్థం, సంకుచితం, కపటత్వమే కనపడుతుంది. జగన్ ఆర్భాటంగా ప్రకటించిన నవరత్నాలు నవమోసా లుగా మిగిలి పోయాయి. చూడబోతే వెండి గిన్నే,తాగ బోతే వెలితి గిన్నెఅన్న చందంగా వుంది జగన్ సంక్షేమం. సొంత లాభం చూసుకొంటూ ప్రజాధనం స్వాహాలో వైసిపి నేతాగణం చేస్తున్న లూటీ ఎన్ని లక్షల కోట్లరూపాయలో అంచనా వెయ్యగల మహా గణాంకులు లేరు. సంక్షేమం మాటున గుట్టుగా ప్రజాధనం దోపిడీకి లాకులెత్తింది జగన్ ప్రభుత్వం. రానున్న ఎన్నికల్లో చావో, రేవో తేల్చు కోవాల్సిన తరుణం కావడంతో ఏ అవకాశాన్ని వదలకుండా జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు పన్ను తున్నారు.మళ్ళీ జగన్ అధికారంకోసం ఎటువంటి అడ్డదారులు తొక్కడానికి, నీచరాజకీయాలు చెయ్యడానికి అయినా వెరవడు, మొహమాట పడడు.

అట్లాగే ఎం ఉద్ధరించారని ప్రజలు రుణ పడి ఉండాలి మీకు? జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయింది.ఇది సాధించామని చెప్పుకునే పరిస్థితి ఉందా? పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు కోసం వివిధ రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఆ దిశగా కనీస ప్రయత్నాలు చెయ్యనందుకు ప్రజలు మీకు రుణపడి ఉండాలా? కర్ణాటకకు టెస్లా కంపెనీ, ఉత్తరప్రదేశ్‌కు సాంసంగ్ మొబైల్ తయారీ కేంద్రం, తమిళనాడు, తెలంగాణలకు అమెజాన్ కేంద్రాలు, అమరాజా,ఫాక్స్ కాన్ వంటి కంపెనీలను తరిమేసినందుకు రుణ పడి ఉండాలా? చంద్రబాబుపై వున్న ద్వేషంతో ప్రగతి బాట పట్టిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు,అమరావతి పై పగపట్టి పడగొట్టినందుకు, పూర్తి కావల్సిన పోలవరా న్ని కలగా మిగిల్చి నందుకు, సకల పన్నులు, చార్జీలు పెంచి ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీసినందుకు, అభివృద్ధిని నిలిపివేసి ఆర్థిక వ్యవస్థను చిన్నా చిన్నం చేసి,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాళా అంచుకు చేర్చినందుకు ప్రజలు మీకు రుణపడి ఉండాలా? అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న రాష్ట్రాన్ని దిక్కుతోచని స్థితికి నెట్టినందుకు, స్వార్థ రాజకీ యాలకోసం ప్రజల భవిష్యత్‌ను బలి పెట్టినందుకు మీకు రుణపడి ఉండాలా జగన్ రెడ్డిగారు?ఒక పక్కన మీ భ్రష్టపరిపాలనపై జనాగ్రహం ఎగిసిపడుతోంది.మీ ప్రజా ప్రతినిధులను వీధి,వీధి లో ప్రజలు తరుముతు న్నా ఏముఖం పెట్టుకొని మాది సంక్షేమ పాలన అని గొప్పలు చెప్పుకొంటూ రుణపడి ఉండమని అడుగుతు న్నారు? కూర్చొని బటన్ నొక్కడం తప్ప ప్రజల కోసం పడిన కష్టం ఏమిటో ఒక్కటి చెప్పగలరా? ఒక ప్రాజెక్టు పూర్తి చేశారా? ఒక్క ఎకరానికి అదనంగా సాగునీరు ఇచ్చారా? ఒక భారీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకువచ్చారా? ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఒక్క రోడ్డు వేసారా? ఇవి ఏమి చెయ్యకుండా జనం సొమ్ములను జనానికే పంచుతూ మీరు నాకు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి అంటూ ప్రజల నుంచి సంతకాలు తీసుకోవడం ఏమిటి? నిజంగా మీరు చెబుతున్నట్లు మీ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరితే లబ్ధి దారుల ఇళ్లకు అక్నాలెడ్జ్‌మెంట్ రసీదులు పంపి రుణపడి ఉంటామని సంతకాలు తీసుకోవాల్సిన అవసరం ఏముంది ?మీకు ప్రచారం పిచ్చ పీక్స్‌కు చేరింది. పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకొని సొంత జేబులో నుండి ఖర్చు పెట్టినట్లు దాన కర్నులుగా ఊదరగొడుతున్నారు.చివరికి బడిపిల్లలకు పెట్టే కోడిగుడ్లమీద జగన్, వైఎస్‌ల పేర్లు ముద్రిస్తున్నారు. ఈ విధంగా ప్రకటనలకు తగలేస్తున్న సొమ్ము జగన్ రెడ్డి జేబు సొత్తు కాదు. అప్పులు తెచ్చి ఇష్టాను సారం ప్రకటనలు ఇచ్చి సొంత మీడియాకు మేలు చేస్తారా? భయంకరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రంలో ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చెయ్యడం సమర్థ నీయమా?

## కర్నూలు అభివృద్ధి "కోట్ల"కుటుంబంతోనే సాధ్యం!

**కొండారెడ్డి బురుజు దగ్గర చర్చకు సిద్ధమా! రామయ్యకు సవాల్ విసిరిన టీడీపీ నేతలు - కోట్లను విమర్శించే స్థాయి బి. వై.రామయ్యకు లేదు**

ఎమ్మిగనూరు (చైతన్యరథం): మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డిని విమర్శించే స్థాయి... అర్హత కర్నూలు నగర మేయర్, వైసీపీ జిల్లా అధ్యక్షులు బి. వై. రామయ్యకు లేదని కర్నూలు జిల్లాను అభివృద్ధి ఎవరు చేశారో కొండారెడ్డి బురుజు దగ్గర చర్చించడానికి సిద్ధమా! అంటూ.. టీడీపీ నేతలు ఆరవీటి సుధాకర్‌శెట్టి, కదిరికోట అదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, అం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ మచాని శివ కుమార్‌లు సవాల్ విసిరారు. శనివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆద్యులు కోట్ల కుటుంబమేనని వాస్తవాలు తెలిసినా కేవలం జగన్ మెప్పు కోసమే బి.వై.రామయ్య కోట్లపై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి దగ్గర రాజకీయ ఓ నామాలు నేర్చుకుని నేడు తిన్నింటి వాసాలు లెక్క పెట్టే విధంగా మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. కర్నూలు జిల్లాలో శాశ్వత పనులకు శ్రీకారం చుట్టింది కోట్ల కుటుంబమేనని ఎల్.ఎల్.సి. ఆధునికరణ, రైల్వే ఆధునికరణ, కర్నూల్ సిటీ అభివృద్ధికి, పల్లె, పల్లెకు త్రాగునీరు ,సాగునీరు, కర్నూలు ప్రభుత్వ అనుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయింపు వంటి పనులు ఎవరు చేశారో నీకు తెలియదా రామయ్యా! అని



ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో నీళ్ల తీసుకురావాలన్నా, నిధులు కేటాయించాలన్నా, నియామకాలు చేపట్టాలన్న కోట్ల కుటుంబానికే సాధ్యమన్నారు. పదే పదే "కోట్ల"పై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బి.వై. రామయ్యను హెచ్చరించారు. ఈ సమావేశంలో... ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కే.ఎం.డి.అబ్దుల్ జబ్బార్, ఎమ్మిగనూరు మండలం నాయకులు మాసుమాను దొడ్డి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, పార్లపల్లి లక్ష్మన్న, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కంపాడు చిన్న రంగన్న, మైనార్టీ నాయకులు గోరా భాష, మహబూబ్ బాషా, ఆఫ్ఘాన్ వలిభాషలు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

**మహాశక్తి చైతన్యరథయాత్రను ప్రారంభించిన కోటం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ అధ్వర్యంలో మహానాడు వేదికగా రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఏర్పడిందని, 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, గుడిపల్లిపాడు సెంటర్ నందు మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధతో కలిసి మహాశక్తి చైతన్య రథయాత్రను కోటంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మహిళా సంక్షేమానికి టీడీపీ పెద్దపీట వేసిందని మహాశక్తి పథకాలు మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా



ఉంటాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రతి ఆడ బిడ్డకు నెలకు రూ.1500 ఆర్థిక సాయంతో పాటు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి ఏడాదికి రూ.15000 చొప్పున ఇస్తామన్నారు. దీపం పథకం ద్వారా ఏటా మూడు గ్యాస్ సెలిండర్లతో పాటు, మహిళలకు రూరల్ ప్రాంతాల్లోని ఆర్టీసి లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సొంతమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ మేకల రామ్మూర్తి, మనుబోలు రామ్మోహన్‌రెడ్డి, మేకల అనిల్ కుమార్, మేకల హరి కృష్ణ, మనుబోలు శ్రీధర్ రెడ్డి, శ్రీ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కడిమి సుధాకర్, బేతనబోయిన శివరామయ్య, పలగాని ప్రశాంత్ రెడ్డి, వల్లూరు అజయ్ కుమార్ రెడ్డి, గూడూరు నారాయణ, రవీంద్ర రెడ్డి, రాచూరు రమేష్, చైతన్య రెడ్డి, దశయ్య, జగన్, సత్యం రాజు, మేకల సురేష్, మునెమ్మ, ఖాదర్ బాషా, ఖాలేషా, హుస్సేన్, అజీజుల్లా, షఫి, శంకరయ్య, అంకబాబు, రాజేష్, కంటేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వంపై దాడి చేస్తున్న జగన్ రెడ్డి

- టీటీడీ బోర్డు సభ్యులుగా లిక్కర్ కేసు నిందితులు, హత్య కేసు నిందితుడి అనుచరులా?
- హిందూమతం పట్ల నమ్మకం లేని కరుణాకర్ రెడ్డికి టీటీడీ ఛైర్మన్ పదవి
- తక్షణమే కళంకిత బోర్డును రద్దు చేసి తిరుమల పవిత్రతను కాపాడాలి: వర్ల రామయ్య

**అమరావతి:** రాష్ట్రంలో హిందుత్వంపై జగన్మోహన్ రెడ్డి దాడిచేస్తున్నట్లుగా కనపడుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంటగలిపేలా ముఖ్యమంత్రి నిర్ణయాలు ఉన్నాయని శనివారం ఒక ప్రకటనలో వర్ల రామయ్య తప్పుబట్టారు. టీటీడీని వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. తాజాగా నియమించిన టీటీడీ బోర్డు సభ్యుల్లో లిక్కర్ కేసులో అరెస్టై అప్రూవర్‌గా మారిన అరబిందో గ్రూప్ డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి స్థానం కల్పించడం శ్రీవారి భక్తులను అవమానించడమే. తిరుమల పుణ్యక్షేత్రంలో కళంకితులకు స్థానం కల్పించడం అంటే హిందువుల మనోభావాలు, దేవస్థానం పవిత్రతను దెబ్బతీయడమే అవుతుంది. అక్రమాస్తుల కేసులో 16 నెలలు జైల్లో ఉన్న ఏ-2 విజయసాయిరెడ్డి అల్లుడికి అన్న కావడమే శరత్ చంద్రారెడ్డి అర్హతా? కడప ఎంపీ, వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడైన అవినాష్ రెడ్డి అనుచరుడు అర్ వెంకట సుబ్బారెడ్డికి టీటీడీ బోర్డులో స్థానం కల్పించడం దుర్మార్గం కాదా? అదేవిధంగా తన అవినీతిని కప్పిపెట్టుకునేందుకు బెంగళూరులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లున్న యలహంక ప్రాంత ఎమ్మెల్యేను టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమించారు. టీటీడీ అంటే పవిత్రతకు మారుపేరు. అలాంటి పవిత్ర సంస్థ పాలకమండలిలో సభ్యులుగా లిక్కర్ మాఫియా కేసుల్లో నిందితులు, హత్యకేసు నిందితుడి అనుచరులకు అవకాశం ఇవ్వడం మన దౌర్భాగ్యం. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీని అత్యున్నతంగా తీర్చిదిద్దగా.. నేడు ముఖ్యమంత్రి దేవాలయ ప్రాశస్త్యాన్ని తగ్గించే రీతిలో వ్యవహరించడం క్షంతవ్యం కాదు. మంత్రి పదవులు లభించని వారికి టీటీడీని



రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. తిరుమల అంటే కోట్లాది మంది హిందువులకు పవిత్ర ప్రాంతం. శ్రీవారిని నిత్యం కోట్లాది మంది భక్తులు దర్శనం చేసుకుని తన్మయత్వం పొందుతారు. అలాంటి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను పథకం ప్రకారం జగన్ రెడ్డి దెబ్బతీస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు సరైన భద్రత కల్పించడం లోనూ విఫలమయ్యారు.

అనేక వివాదాస్పద నిర్ణయాలతో టీటీడీ ప్రతిష్టను దిగజారుస్తున్నారు. తిరుమల కొండపై పదేపదే అద్దెలు పెంచడం ద్వారా శ్రీవారిని భక్తులకు దూరం చేస్తున్నారు. దేవుడి పట్ల, హిందూమతం పట్ల నమ్మకం లేని వ్యక్తి కరుణాకర్ రెడ్డికి టీటీడీ ఛైర్మన్ పదవి అప్పగించారు. అన్ని సాంప్రదాయాలను తుంగలో తొక్కి తన ఇష్టానుసారంగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. దేవస్థానం పాలకమండళ్లలో 60శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయిస్తామని చెప్పి మాటతప్పారు. టీటీడీ బోర్డులో ఐదోవంతు ముఖ్యమంత్రి తన సొంత సామాజికవర్గానికే ప్రాధాన్యత ఇవ్వడం రాష్ట్రంలో పాలనకు నిదర్శనం. టీటీడీ బోర్డులో కళంకితులను, వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని తక్షణమే తొలగించి నూతన బోర్డును వేయాలి. భక్తుల మనోభావాలను గౌరవించడంతో పాటు తిరుమల పవిత్రతను, వేంకటేశ్వరస్వామి ఔన్నత్యాన్ని కాపాడాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీని మార్చారు

- లిక్కర్ కేసు నిందితులు, భూబకాసురులు, అన్యమతస్థులు, గంజాయి స్మగ్లర్లను బోర్డు సభ్యులుగా నియమించారు
- మండిపడ్డ తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

**అమరావతి:** అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నేడు రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. టీటీడీ బోర్డులో అవినీతి పరులను, లిక్కర్ కేసు నిందితులను, అక్రమార్కులను, భూబకాసురులను, అన్యమతస్థులను, గంజాయి స్మగ్లర్లను నియమించారని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి వాళ్లను కార్యవర్గంలో చేర్చుకుని తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నార న్నారు. భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో టీటీడీ బోర్డు విఫలమవుతోంది. టీటీడీ బోర్డు రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది.

టీటీడీ పవిత్రత, ఇతర సౌకర్యాల కల్పనపై జగన్మోహన్ రెడ్డి ఏనాడూ దృష్టి పెట్టలేదు. భూమన కరుణాకర్ రెడ్డి క్రిష్టియన్. అలాంటి వ్యక్తిని ఛైర్మన్ గా చేశారు. వాళ్ల అమ్మాయికి క్రిష్టియన్ పద్ధతిలో పెళ్లిచేశారనే వార్తలు ఉన్నా.. ఎలాంటి చలనం లేదు. కొండను బోడిగుండు అని మాట్లాడిన చరిత్ర కరుణాకర్ రెడ్డిది. టీటీడీ బోర్డులో అనేకమంది జాతి రత్నాలను



తీసుకున్నారు. అందు లోనూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడుగా ఉండి అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డికి టీటీడీ బోర్డు సభ్యత్వం ఇవ్వడం తిరుమల పవిత్రతను దెబ్బతీయడమే. విశ్వనాథ్ రెడ్డి భారతీరెడ్డికి అనుచరుడు. ఇతను బెంగళూరులో జగన్ రెడ్డి ప్యాలెస్ కు, అవినీతికి కాపలాదారుడు. ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కొడుకు గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబట్టాడు.

మడకశిర ఎమ్మెల్యే కోల్డ్ స్టోరేజీని కబ్జా చేసిన కబ్జారాయుడు. టీటీడీ బోర్డులో నియమించిన మొత్తం 24 మంది జాతిరత్నాలే. శిద్దా రాఘవరావు కుమారు డిని తీసుకువచ్చి బోర్డు సభ్యత్వం ఇచ్చారు. ఎలాంటి పరిశీలన, చిత్తశుద్ధి లేకుండా బోర్డును ఏర్పాటుచేశారు. గతంలో టీడీపీ పాలనలో టీటీడీ పవిత్రతను కాపాడింది. తిరుమల నడక దారిలో చిరుత దాడిలో చిన్నారి చనిపోతే.. కర్రలు ఇస్తున్నారు. కర్రలకు పులులు, సింహాలు అగుతాయా అని అనిత ప్రశ్నించారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శివా.. పార్టీ నాయకుడివా ?

- ప్రవీణ్ ప్రకాష్‌పై ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ధ్వజం

**అమరావతి:** రాష్ట్రంలో వాలంటీరు వ్యవస్థను పొగుడుతూ, సెప్టెంబర్ 4 తరువాత బడి బయట పిల్లలు ఉంటే తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చేసిన వ్యాఖ్యల పట్ల ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రవీణ్ ప్రకాష్ ఓ ఐఏఎస్ అధికారి మాదిరి కాకుండా తన వ్యాఖ్యలు, చర్యలతో వైకాపా పార్టీ నాయకుడి మాదిరి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వాలంటీర్లు కొందరు ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు పొందుతూ వైకాపా కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లను పోలింగ్ బూత్ వరకూ తీసుకొచ్చి వైకాపాకు ఓటు వెయ్యాలని, లేదంటే ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని బెదిరించారన్నారు. దొంగ ఓట్లను చేర్చడంలోను, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారి ఓట్లు తొలగించడంలోనూ కొందరు వాలంటీర్లు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ విషయాలన్నీ ప్రవీణ్ ప్రకాష్‌కు తెలీదా అని ప్రశ్నించారు.

బడి బయట పిల్లలు ఉంటే వారిని గుర్తించి బడిలో చేర్పించడంలో విద్యా శాఖ పరిధిలోని ఎందరో ఐఏఎస్ అధికారులు, జిల్లా, మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిరంతరాయం కృషి చేశారన్నారు. వారి మాదిరిగానే ప్రవీణ్ ప్రకాష్ కృషి చేసి తన సమర్థత నిరూపించుకోవాలన్నారు. అంతే కానీ సెప్టెంబర్ 4 తరువాత బడి బయట పిల్లలు వుంటే తన ఐఏఎస్ ఉద్యోగానికి రాజీనామా చేస్తానని ప్రకటించడంతో తాను రాజకీయ నాయకుడి మాదిరిగా వ్యవహరిస్తున్నట్టుగా వుందని విమర్శించారు. రాత్రి వేళల్లో పిల్లలను, బడుల్ని పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులను, పిల్లల్ని మానసిక ఒత్తిడికి గురి చేస్తు న్నారని ..ఫలితంగా ఉపాధ్యాయుల మరణ రేటు పెరగడానికి కారణమవుతున్నారన్నారు. అంతే కాకుండా ఉపాధ్యాయులను స్వచ్ఛంద పదవీ విరమణ దిశగా ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. ప్రవీణ్ ప్రకాష్ తన దుందుడుకు వైఖరిని మార్చుకొని ముందు ఉపాధ్యాయులను శత్రువులుగా కాకుండా మిత్రులుగా చూసే ధోరణి అలవరచుకోవాలని హితవు పలికారు. గౌరవ ప్రదమైన ఉపాధ్యాయవృత్తిని కించపరిచేలా



ప్రవీణ్ ప్రకాష్ చేష్టలు ఉన్నాయి. దాని వలన విద్యార్థులలో ఉపాధ్యాయులపట్ల చులకన భావం ఏర్పడితే నైతిక విలువలు పూర్తిగా లేకుండా పోయి సమాజం ప్రమాదంలో పడిపోతుందన్నారు. టీచర్లు ప్రశాంతంగా పిల్లలకు విద్యా బుద్ధులు అలవర్చే రీతిన అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చూడాలని, తప్పితే వాళ్ళలో మానసిక సంఘర్షణ పెంచడం సబబు కాదని అన్నారు. కొందరు వాలంటీర్లు అధికార పార్టీకి కోవర్టులుగా పని చేయడంతో పాటు, గ్రామాల్లోని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని, అధికార పార్టీ అండతో రాజ్యాంగేతర శక్తిగా మారి సామాన్య ప్రజలని వేధిస్తున్న తీరును ప్రవీణ్ ప్రకాష్ గుర్తించాలని అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో 3లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను విడిచిపెట్టారని, వారిని ప్రవీణ్ ప్రకాష్ ఎందుకు ఆపలేక పోయారని ప్రశ్నించారు. ఎపీపీఎస్సీ ద్వారా నియమితులై చట్టబద్ధంగా ఏర్పడిన సచివాలయ వ్యవస్థ పనిచేస్తుందని, కాని వారికి తగిన బాధ్యతలు అప్పగించకుండా, మానవ వనరులను పూర్తిగా వినియోగించకుండా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు మూలమైన పంచాయితీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రాజ్యాంగ, చట్టబద్ధమైన పంచాయితీ, సచివాలయ వ్యవస్థలు వుండగా, వైకాపా కార్యకర్తల్లా ఉపయోగపడతారని పెంచి పోషిస్తున్న వాలంటీర్ వ్యవస్థను ప్రశంసించడం ఎంతవరకూ సరైనదో ప్రవీణ్ ప్రకాష్ ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు.

## కార్మికుల్ని నట్టేట ముంచిన ఘనుడు జగన్ రెడ్డి

- విజయవాడలో టీఎన్ టీయూసీ లో చేరిన ఐఎఫ్ టీ యూ సభ్యులు

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గాన్ని, కార్మికులని నట్టేట ముంచిందని, నాడు టీడీపీ చంద్రన్న భరోసా పేరుతో ప్రతిఒక్కరికి భీమా సౌకర్యం కల్పిస్తే నేడు జగన్ భీమాను రద్దు చేసి కార్మికులను మోసం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ కార్యాలయంలో టీఎన్ టీయూసీ అధ్యక్షుడు గురిమెళ్ళ చిన్న ఆధ్వర్యంలో ఐఎఫ్ టీ యూ నుంచి పెద్దఎత్తున టీఎన్ టీయూసీలోకి చేరారు. వారికి బొండా ఉమా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ... టీడీపీ హయాంలో కార్మికులకు అండగా నిలవడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు. లైఫ్‌టాక్స్‌లు తగ్గించడం, పోలీసుల నుంచి అధికంగా ఫైన్లు వేయకుండా చూసేవారమన్నారు. జగన్ పాలనలో డ్రైవర్ చేయూత పేరుతో రూ.10 వేలు ఇచ్చి టాక్స్ పేరుతో ఏడాదికి రూ.1,00,000 లక్ష లాగేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారంగా ఫొటోలు తీసి ఫైన్లు వేయడం, కాకి షర్టు వేసుకోలేదనే కారణంతో డబ్బులు వసూల్ చేస్తున్నారని అన్నారు. 2014 నుండి 2019 కాలంలో కార్మికులందరూ స్వర్ణయుగంలో ఎలాగైతే జీవించారో అటువంటి పరిపాలనను తిరిగి తీసుకొని వచ్చి రామరాజ్యాన్ని తీసుకొస్తామని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎన్ టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, కుంభ కనకరావు తదితరులు పాల్గొన్నారు.



## మన్నవ మోహనకృష్ణ సేవలు అభినందనీయం



గుంటూరు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ సేవలు అభినందనీయమని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మన్నవ మోహనకృష్ణ టీడీపీ అధినేతతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను, గుంటూరు జిల్లాలో యువగళం విజయవంతానికి చేసిన కృషిని చంద్రబాబుకు వివరించారు. పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధినేత దృష్టికి మన్నవ తీసుకొచ్చారు. పార్టీ ఆదేశాలను కొనసాగిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మన్నవను చంద్రబాబు అభినందించారు.

# కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రూ.669 కోట్లు దారి మళ్లించిన జగన్ సర్కార్
- కార్మికుల పోరాటానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుండి వైసీపీ ప్రభుత్వం రూ.669 కోట్లు నిధులను దారిమళ్లించడం దారుణమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కష్టజీవులు శ్రమను ప్రభుత్వం దోచుకోవడం దుర్మార్గమన్నారు. శనివారం పల్నాడు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు ఆధ్వర్యంలో పలువురు కన్నా లక్ష్మీనారాయణనను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుండి ముఖ్యమంత్రి జగన్ రూ.669కోట్లు ఇతర పథకాలకు దారి మళ్లించారన్నారు. ప్రతి నిర్మాణం నుండి కార్మికుల సంక్షేమం కొరకు 1% రుసుం వసూలు చేసి సంక్షేమ నిధికి జమ చేస్తారన్నారు. ఈ నిధిని కార్మికుల వైద్య ఖర్చులకు, పిల్లల చదువులకు లేదా ఎవరైనా కార్మికుడు మరణిస్తే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. కాని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ నిధిని దారి మళ్లించి కార్మికుల పొట్టకొట్టారన్నారు. కరోనా సమయంలో ప్రతి కార్మికునికి 10,000లు ఇస్తానని వాగ్దానం చేసిన జగన్ సర్కార... ఇప్పటి వరకు ఒక్కరికూడా నిధులు ఇవ్వలేదన్నారు. కార్మికుల ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని కన్నా ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్మిక సంఘ సహాయ కార్యదర్శి కోట అంజనేయులు, పట్టణ కార్యదర్శి దోకిన పాపారావు, సత్తెనపల్లి డివిజన్ కార్యదర్శి నూర్ భాషా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల పాపం టీడీపీది కాదు..!వైసీపీ దే..!

- తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక..,స్థానిక సంస్థల ఎన్నికలే ఇందుకు సాక్ష్యం
- టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్



**తిరుపతి (చైతన్యరథం):** ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే దొంగ ఓట్ల పాపమని..,ఏనాడు కూడా తెలుగుదేశం ఇటువంటి నీచ సంస్కృతికి పాల్పడలేదని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దొంగ ఓట్లకు సంబంధించి.. టీడీపీపై చేసిన విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. అడ్డదారుల్లో అందలమెక్కాలని వైకాపా చూస్తుందని ఆరోపించిన నరసింహ యాదవ్..,అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో వైసీపీ నాయకులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు దొంగ ఓట్ల నమోదుకు తెరతీసారని దుయ్యబట్టారు. సామాన్యునికి రాజ్యాంగం కల్పించిన హక్కు..,ఓటు హక్కు అన్నారు. సామాన్యుని వజ్రాయుధం ఓటు అనీ.. అటువంటి విలువైన దాన్ని దొంగ ఓట్లుగా మలుచుకునేందుకు వైసీపీ ఎమ్మెల్యేలు ప్రయత్నించడం అప్రజాస్వామికమన్నారు. ఈ నీచ సంస్కృతిని ప్రతి పౌరుడు ఖండించాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. తిరుపతికి జరిగిన ఎంపి ఉపఎన్నికలో ఏకంగా దొంగ ఐడెంటి కార్డు సృష్టించి, తిరుపతికి సమీపంలోని పొరుగు జిల్లాల నుంచి కూడా జన సమీకరణ చేసి దొంగ ఓట్ల ఎలా వేసుకున్నారో..,రాష్ట్ర ప్రజలకు తెలియదా? అని ధ్వజమెత్తారు..,అలాగే స్థానిక ఎన్నికల్లో వైసీపీ ఎలాంటి మార్గాలను ఎంచుకొని ఓట్లను దండుకొందే..యావత్ ప్రపంచానికి తెలుసునన్నారు. అటువంటి నీచ సంప్రదాయాలకు ఎప్పుడు టీడీపీ ఒడికట్టలేదని ఆయన తెలియజేశారు. ఇవేవీ తెలీదన్నట్టు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి..,నేపాన్ని తెలుగుదేశం పార్టీ పై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై నెట్టడం సమంజసమేనా? అని నిలదీశారు. ఎవరు దొంగ ఓట్ల నమోదుకు శ్రీకారం చుట్టారో..? రాష్ట్ర ప్రజలకు తెలుసునని..! మరి ఇవన్నీ పెద్దిరెడ్డికి తెలియదా. .? తెలిసి కూడా ..,టీడీపీ పై బురద జల్లడం రాష్ట్ర మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు రామచంద్రారెడ్డికి తగునా..? అని సూటిగా ప్రశ్నించారు. జరిగిన పరిణామాల న్నింటినీ పెద్దిరెడ్డి విజ్ఞతకే తాము వదిలేస్తున్నామన్నారు. ఏది ఏమైనా దొంగ ఓట్లపై టీడీపీ ఇప్పటికే అలుపెరగని పోరాటాన్ని చేస్తుందని భవిష్యత్తులో కూడా ఇదే పందాను కొనసాగించి.., దొంగ ఓట్ల నమోదుకు సంబంధించిన అన్ని ఆధారాలను ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామన్నారు. అలాగే న్యాయపోరాటం కూడా చేసేందుకు వెనుకాడబోమని నరసింహ యాదవ్ తేల్చి చెప్పారు.

## సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్ర

- వైసీపీ పని అయిపోయింది : యార్లగడ్డ సుచిత్ర



**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవంతం అయ్యిందని, ప్రజలు స్వచ్చందంగా తరలి వచ్చి లోకేష్‌కు ఘనస్వాగతం పలికి తమ సంఘీభావాన్ని తెలియజేస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. లోకేష్ పాదయాత్ర చూసి వైసీపీ నేతలకు భయం పట్టుకుందని కాబట్టే యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైసీపీ పని అయిపోయిందని, సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్రే అవుతుందని సుచిత్ర హెచ్చరించారు. యువగళం పాదయాత్ర ఉమ్మడి కృష్ణా జిల్లాలో దిగ్విజయంగా జరిగిందని, స్వచ్ఛందంగా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి సంఘీభావాన్ని తెలియజేశారు అన్నారు. ప్రకాశం బ్యారేజీ మొదలు విజయవాడ, పెనమలూరు, గన్నవరం వరకు లోకేష్‌కి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. గన్నవరంలో జరిగిన బహిరంగ సభకు జనం పోటెత్తారని,సభకు వచ్చిన ప్రజా ఉప్పెనను చూసి కొంతమంది వైసీపీ సైకోలు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని, వైసీపీ సైకోలకు రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## నేరచరితులైన వారికి పాలకమండలిలో చోటు లేదు

- ప్రభుత్వ నియామకాలు వెంటనే రద్దు చేయాలి : సప్తగిరిప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం) :** టీటీడీ పాలకమండలిలో నేరచరితులైన వారిని సభ్యులుగా చేర్చడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో నేరచరిత్ర లేనివారే లేనట్టు పూర్తిగా అవినీతి కేసుల్లో నిందితులుగా ఉన్నవాళ్లను, జైలు శిక్ష అనుభవిస్తున్నవారిని పాలక మండలిలో నియమించడం బాధాకరమన్నారు. పాలకమండలి సభ్యులకు ఎటువంటి నేరచరిత్ర ఉండకూడదనే దేవదాయ శాఖ చట్టం స్పష్టం చేస్తున్నప్పటికీ చట్టాన్ని ధిక్కరించి, ధర్మాన్ని అతిక్రమించి ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డికి చోటు కల్పించడం దారుణమన్నారు. గతంలో జంబో జట్టు ప్రకటించి కోర్టులు అక్షింతలు వేయించుకున్న జగన్ సర్కార్... మరోసారి వివాదాస్పదమైన నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. టీటీడీ పాలకమండలిని రాజకీయ నాయకుల పునరావాస మండలిగా నేర చరిత్రల ఆస్థాన మండలిగా మార్చేయడం భావ్యం కాదన్నారు. తక్షణమే పాలకమండలి సభ్యుల నియమాకాన్ని నిలిపివేయాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# పేదలపై వివక్ష చూపుతున్న వైసీపీ ప్రభుత్వం

- సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారిపై వివక్షత
- అభివృద్ధి చెందాలంటే పుట్టపర్తి గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరాలి



**పుట్టపర్తి (చైతన్యరథం):** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో వైసీపీ ప్రభుత్వం తీవ్రస్థాయిలో పేదలపై వివక్ష చూపిస్తుందని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రం మీర్జాపురం పంచాయతీ నందు మహాశక్తి ఇంటింటా కార్యక్రమాన్ని మొదలుపెట్టి మన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు సాలక శ్రీనివాసులు, శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... అభివృద్ధికి అమడ దూరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని అర్హులకు రావలసిన సంక్షేమ పథకాలను నిబంధనలు పెట్టి దూరం చేశారని అలాగే భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొత్తచెరువు మండలం కేంద్రం మీర్జాపురం పంచాయతీ నందు టీడీపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీలో గల పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి తెలుగుదేశంపార్టీని ఆశీర్వదించవలసిందిగా అభ్యర్థించారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమ స్థాయిలో ముందుకెళ్లాలంటే తిరిగి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలంటే ఈరాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆయన కోరారు. అదేవిధంగా పుట్టపర్తి అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడిందని తిరిగి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్లాలంటే ఇక్కడ ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరి తీరాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ కన్వీనర్ శ్రీనివాసులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, శేఖర్, అంజన్, మండల మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, ఎనుములపల్లి కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ, ఒడిసి మహిళ నాయకురాలు మస్తానమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన "బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని తిరుమల తిరుపతి దేవస్థాన శేషవస్త్రంతో సత్కరించి, శ్రీవారి ప్రసాదాన్ని అందజేస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో లోకేష్ పాదయాత్ర సూపర్ సక్సెస్

## ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లాలో నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయిందని, కృష్ణాజిల్లా ప్రజలు లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం పట్టారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు.

నూజివీడు మండలం పోతిరెడ్డి పల్లి గ్రామం నుంచి ముసునూరు వరకు నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నానని, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, అన్ని వర్గాల వారు పాదయాత్రలో పాల్గొని జేజేలు పలికారని, తాను లోకేష్ బాబుతో పాటు తూర్పు నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని ప్రాంతాలలో పాదయాత్రలో పాల్గొన్నానని, నారా లోకేష్ పాదయాత్రలో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. వేలాది మంది మధ్యలో కూడా తనలాంటి వారిని "అన్నా" అని సంభోదిస్తూ ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

ఈ పాదయాత్రలో రెండు, మూడు చోట్ల వైసీపీ వారు కవ్వింపు చర్యలకు పాల్పడినా పాదయాత్ర



దిగ్విజయంగా జరుగుతున్నదని, లోకేష్ ఒక పరిణితి చెందిన రాజకీయ నాయకుడిలా రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పాదయాత్ర నిర్వహించడం, ఆ పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి తొలిమెట్టుగా గద్దె అభివర్ణించారు.

# పశువులకు నివాసంగా మారిన ఉర్దూ యూనివర్శిటీ



కర్నూలు (చైతన్యరథం): ఉరవకల్‌లోని నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఉర్దూ యూనివర్సిటీని కర్నూలు ఇంఛార్జి టీజీ భరత్ ,ఇతర నాయకులు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ముస్లిం మైనారిటీలకు ద్రోహం చేస్తుందని, యూనివర్సిటీ గాను చంద్రబాబు 144 ఎకరాల భూమిని కేటాయించి నిధులు మంజూరు చేయడం జరిగినా అక్కడ అభివృద్ధి మాత్రం ఏమాత్రం కానరావడం లేదన్నారు. పిల్లలు చదువుకోవాల్సిన యూనివర్సిటీ ప్రస్తుతం పశువులకు నివాసంగా మారింది.

ఇప్పుడైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఉర్దూ యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్ , మున్ని , అడ్వకేట్ జహంగీర్, జహంగీర్, మన్సూర్, రమీజ్, మహబూబ్, బషీర్, రఫీ, ఇబ్రహీం, సలీం, తదితరులు ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల అనుమతి లేకుండా క్వారీలు ఏర్పాటు చేస్తే ఊరుకోం

- క్రషర్ యూనిట్స్ ఏర్పాటును వెంటనే ఆపాలి
- రైతులకు వ్యతిరేకంగా ఏ పని చేసినా అడ్డుకుంటాం
- పిన్నదరిలో వివాదంపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం
- రైతులతో కలిసి క్వారీల ప్రాంతాన్ని పరిశీలించిన శ్రీరామ్

తాడిమర్రి (చైతన్యరథం) : గ్రామస్తుల అనుమతి లేకుండా కంకర క్వారీలు ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామంలో వైకాపా నాయకులు స్థానిక గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండా అక్రమ కంకర క్వారీతో పాటు కంకర క్రషింగ్ మిషన్ ఏర్పాటు చేయడంపై శ్రీరామ్ తీవ్రంగా స్పందించారు. శనివారం స్థానిక రైతులతో కలిసి కంకర క్వారీలు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. క్రషర్ యూనిట్స్ ఏర్పాటు చేస్తే ఎంత మేర ప్రభావం ఉంటుందన్నది శ్రీరామ్ ఆరా తీశారు. అలాగే 10 గ్రామాలకు ఆరాధ్య దైవంగా ఉన్న పురాతన మైనటువంటి అక్కమ్మ అలయాన్ని కూడా సందర్శించారు. గ్రామస్తులు ఇక్కడ కంకర క్వారీలు ఏర్పాటు చేస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఈ విషయం మీద జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేశామని వివరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పిన్నదరి గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 335 లో గ్రామ ప్రజలకు



ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజల అభిప్రాయాన్ని సేకరించ కుండా సుమారు 3 హెక్టార్ల విస్తీర్ణంలో అధికార పార్టీ నాయకులు క్వారీ మరియు క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ క్వారీ, క్రషర్ మిషన్ వేస్తే క్వారీలో బ్లాస్టింగ్ చేసినపుడు పంటపొలాల్లో పనిచేస్తున్న కూలీలు ప్రమాదానికి గురవడంతో పాటు, రైతుల పంట పొలాల్లోని డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ మోటర్లు కూడా నాశనమవుతాయన్న ఆందోళనలో రైతులు ఉన్నార న్నారు. క్రషర్ స్టార్ట్ చేసినపుడు విపరీతంగా ధూళి, చిన్న ఇసుక రేణువులు పంట పొలాల మీద పడి పంట ఎదుగుదలకు ఆటంకం కలుగుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో దాదాపు 1000 ఎకరాల విస్తీర్ణంలో దానిమ్మ, చీని, బొప్పాయి, వేరుశెనగతో పాటు కూరగాయలు పండిస్తున్నారని వీరికి కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ గ్రామాల్లో ప్రజలు అత్యధికంగా వ్యవసాయం మీద అధార పడి బతుకుతున్నారని... అలాంటిది వారి జీవితాలతో ఆటలాడే విధంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి నేను కూడా తీసుకెళ్లానని, ఇప్పటికైనా దీనిపై జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి క్వారీలు క్రషర్ యూనిట్లకు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేసిన కచ్చితంగా వాటిని అడ్డుకుంటామని శ్రీరామ్ హెచ్చరించారు..

# బందరు దళిత జర్నలిస్ట్ మృతి పెద్ద మిస్టరే..!?

- ప్రమాదమా? చంపారా?
- అనుమానం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం) : స్నేహ శీలి.. నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే కలం యోధుడు.. బందరు 99 టీవి రిపోర్టర్ శ్రీనివాస్ అనుమానస్పద మృతి కేవలం రోడ్డు ప్రమాదంగా పోలీసులు చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది. గుర్తు తెలియని వాహనం ఢీ కొడితే.. కోమాలోకి వెళ్లి శ్రీనివాస్ చనిపోయినట్టు పోలీసులు సరికొత్త కథ అల్లుతున్నట్లుగా అనిపిస్తోం దని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యా నించారు. ఘటన స్థలిని పరిశీలిస్తే.. శ్రీని వాస్‌ను ముమ్మాటికీ హత్య చేశారని పోలీ సులకు సైతం అర్థమౌతుందన్న ఆయన ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. "శ్రీనివాస్ ప్రతి రోజు మూడు స్థంబాల సెంటర్ నుంచి సుల్తానగరం, ముక్కొల్లు, మీదుగా డోకిపర్రు వెళ్తారు. కానీ శుక్రవారం రాత్రి అరిసెపల్లి సమీపం లోని ప్లై ఓవర్ మీదుగా కాకుండా.. సర్వీస్ రోడ్డులోకి ఎందుకు వెళ్లారు? అ రోడ్డులో రాంగ్ రూట్‌లో ఎదురు వచ్చే వాహనాలు ఉండవు. ఒక వేళ వచ్చి ఢీ కొడితే.. శ్రీనివాస్ బైక్ పడిపోవాలి. ఇదేమి చిత్ర మో? ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్.. కోమాలోకి జారుతున్నా.. తన బైక్ కు స్టాండ్ వేసి.. తన కవర్ లోని మందు సీసాను భద్రంగా రోడ్డు పక్కన పెట్టి.. తల నుంచి రక్తం కారుతున్నా.. ఓ పక్కకు ఒరిగి పడుకోవటం విశేషం. ఇది సరే.. ఘటన స్థలిలో ఓ మహిళ, మరో వ్యక్తి చెప్పులెవ్వరివి? అసలు శ్రీనివాస్ అక్కడకు ఎందుకు వెళ్లారు? ఎవరన్నా పిలిచారా? ఏమో.. శ్రీనివాస్ కాల్ డేటా మాత్రమే నిజం చెప్తుంది. అదీ పోలీసులు ప్రయత్నిస్తేనే సుమా.. ఇటీవల డాక్టరమ్మ హత్య కేసు ముడి విప్పిన బందరు పోలీసులకు జర్నలిస్ట్ 174 కేసును ఛేదించటం పెద్ద కష్టమేమీ కాదు." అని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మాజీ మంత్రి పరిటాల సునీత అధ్వర్యంలో తెలుగు మహిళా సభ్యులు

రాప్తాడు (చైతన్యరథం): గత తెదేపా ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను, నాడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలను, స్థానిక గ్రామ, మండల నాయకులతో కలసి వివరించి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని, రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని స్థానిక ప్రజలకు రాప్తాడు నియోజకవర్గం తెలుగు మహిళా సభ్యులు సూచించారు. రామగిరి మండలం, పోలేపల్లి పంచాయతీలో మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా గ్రామస్థులకు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులతో పాటు తెలుగు మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీదేవి, సుకన్య, అనిత, రత్నమ్మ, పెద్ద లక్ష్మీదేవి, రామాంజనమ్మ, చెన్నమ్మ, సావిత్రి, అస్మత్, వరలక్ష్మి, స్వర్ణక్క అక్కమ్మ, హేమ తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్నపాలెంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

- ఇంటింటికి కరపత్రాలను పంపిణీ తెలుగు మహిళలు



గూడూరు (చైతన్యరథం): కోట మండల పార్టీ అధ్యక్షులు సర్వోత్తమ రెడ్డి సూచనలతో, వెంకన్నపాలెం గ్రామం నందు సర్పంచ్ కోకొల్లు మధుయాదవ్ సహకారంతో, తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి మట్టం. శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామం నందు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచి వారు మద్దతు తెలుపుతూ ఇచ్చిన పసుపు దారాలు తీసుకోవడం జరిగింది. అనంతరం మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మన భవిష్యత్తుకి గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు మానిఫెస్టోలో మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి పేరుతో పొందుపరిచిన తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు ,ఉచిత బస్సు ప్రయాణం పథకాలను గురించి తెలుగు మహిళలు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వూరు. భారతి రెడ్డి,పార్లమెంట్ కార్యదర్శి శ్రీపతి.నరసమ్మ,నియోజక వర్గ మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి.శైలజ,గూడూరు మండలం మహిళా అధ్యక్షురాలు మల్లి.శ్యామల, చిల్లకూరు మండల మహిళా అధ్యక్షురాలు నెల్లటూరు.సుప్రజ,జలీల్ అహ్మద్,దారా సురేష్,బాలకృష్ణ యాదవ్,పురిణి శ్రీనివాసులు,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ కేశినేని నాని అధ్యక్షతన విజయవాడలో దిశ కమిటీ సమావేశం
- ఈమూడు నెలల్లో అభివృద్ధి పనులు ప్రారంభించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటాం

విజయవాడ (చైతన్యరథం) : ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఎన్టీఆర్ జిల్లాకు సుమారు 88వేల ఇళ్లు మంజూరు చేస్తే.. అందులో ప్రస్తుతానికి 18వేలు మాత్రమే నిర్మాణం జరిగాయని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా దిశ కమిటీ సమావేశం జరిగిందని ఆయన అన్నారు. కొన్ని కారణాల వల్ల ఇన్ని రోజులు దిశ కమిటీ సమావేశం నిర్వహించలేదని కేశినేని తెలిపారు. ఇకపై ప్రతీమూడు నెలలకు ఒక్కసారి దిశ కమిటీ సమావేశం నిర్వ హిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనులు ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని నాని తెలిపారు. ఈ మీటింగ్లో చర్చించిన అంశాలకు సంబంధించిన పనులు.. మూడు నెలల తరువాత.. దిశ కమిటీ సమావేశం జరిగే నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు నాని తెలిపారు. ఈమూడు నెలల్లో అభివృద్ధి పనులు ప్రారంభించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వస్తున్న నిధులు, పథకాల పని తీరుపై సమావేశంలో ప్రధానంగా చర్చిం చినట్లు కేశినేని నాని తెలిపారు. కేంద్రం నుండి విధులు మంజూరులో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఏ.కొండూరులోని కిడ్నీప్రభావిత తండాలలో కృష్ణాజలాలను అందించే విధంగా చేపట్టిన పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ



సమావేశంలో జడిపి సిఇఓ వి. జ్యోతిబసు, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డ్వామా పిడి జె. సునీత, వ్యవసాయశాఖ జేడి యస్. నాగమణమ్మ, ఏపిసిపిడిసియల్ యస్ఇ ఏ.మురళీకృష్ణ, డియస్ఓ జి. మోహన్ బాబు, డియం హెచ్ డా. సుహాసిని, హౌసింగ్ పిడి యం. రజనికుమారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఏ. సుధాకర్, ఇరిగేషన్ యస్ఇ టిజెహెచ్. ప్రసాదబాబు, ఆర్ డబ్ల్యుయస్ యస్ఇ డి. వెంకటరమణ, ఐసిడియస్ పిడి జి. ఉమాదేవి, యజ్ఞయం కె. ప్రియాంక, యన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు డైరెక్టరు డి.వి. నారాయణరెడ్డి, కమిటీ సభ్యులైన లింగాల గ్రామసర్పంచ్ కె.వేణుగోపాల్ రెడ్డి, ముక్త్యాల గ్రామసర్పంచ్ షేక్ హస్మతూన్ లతోపాటు సభ్యులు గోపరాజు రష్మీ, దాసరి మల్లేశ్వరి, ఎక్కిరాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారానికి మంచి స్పందన

- టీడీపీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి



అమరావతి (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ తలపెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. దీంతో ఈ కార్యక్రమాన్ని మరింత దూకుడుగా నిర్వహించేందుకు పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు నేతృత్వంలో జరిగిన తెదేపా రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ప్రత్తిపాటి మీడియా ప్రతినిధులకు వివరించారు.

సెప్టెంబరు 1వ తేదీ నుంచి నెలన్నరపాటు రాష్ట్రవ్యాప్తంగా 'బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు చంద్రబాబు నిర్ణయించినట్లు ప్రత్తిపాటి పేర్కొన్నారు. పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ' ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు వెల్లడించినట్లు ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ తరాలకు గ్యారెంటీగా తమ పాలన ఉంటుందనే నమ్మకం కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు.

# మీ అన్న, తల్లిగారి పేరు మీదనే రెండేసి ఓట్లు ఉన్నాయి

# దీనికేమంటావ్ ప్రకాష్ రెడ్డి..?

- దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామన్న మాజీ మంత్రి సునీత

రాప్తాడు (చైతన్యరథం) : ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేది మాత్రం తప్పుడు పనులని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇష్టానుసారం గా దొంగ ఓట్లు ఎక్కించుకున్న ప్రకాష్ రెడ్డి పైగా మా మీద ఆరోపణలు చేస్తున్నారని ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ మీ అన్న చందు, తల్లి ప్రేమకుమారికి రెండు చోట్ల ఓటు హక్కు ఎలా ఉందో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మీ గ్రామంలో సుమారు 476వరకు గుర్తించని ఓట్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఇలాంటి అక్రమాలు ప్రకాష్ రెడ్డి చేస్తూ.. పైగా విమర్శలు మాపై చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ప్రకాష్ రెడ్డి మాత్రమే కాకుండా మంత్రి పెద్దిరెడ్డి కూడా ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

2019 ఎన్నికల ముందు తాము 60లక్షల దొంగ ఓట్లు ఎక్కించుకున్నామని.. చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆయన చెప్పినట్టు మేము దొంగ ఓట్లు ఎక్కించుకుని ఉంటే.. మీరెలా గెలుస్తారని ప్రశ్నించారు. దొంగ ఓట్లు, డబుల్ ఓట్లతో గెలుపొంది పచ్చి అబద్దాలు చెబుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. గత ఎన్నికల్లోనూ ప్రొద్దుటూ రుకు చెందిన వారు వాహనాల్లో తిరుగుతూ హడావుడి చేశారని... ఇప్పుడు ఇంటింటా ఓటర్ సర్వే కి వచ్చిన బీఎల్ఓ, బీఎల్ఏలను మీ సోదరుడు బెదిరిస్తున్న మాట నిజం కాదా అని నిలదీశారు. చనిపోయిన వారు ఓట్లు వేస్తారా అంటూ తొలగించకుండా అడ్డుకుంటున్న ప్రకాష్ రెడ్డి వారి ఓట్లను తమ ఖాతాలో వేసుకుంటున్నారన్నారు. మేము ఆధారాలతో సహా ఇప్పటికే 12వేల నకిలీ ఓట్లు అంటే డబుల్ ఎంట్రీ, వలస వెళ్లిన, చనిపోయిన వారివి ఉన్నాయని కలెక్టర్ కి చెప్పామన్నారు. ప్రస్తుతం జరిగిన హౌస్ టు హౌస్ ఓటర్ వెరిఫికేషన్ లో ఇప్పటివరకు 20వేల వరకు ఓట్లు తేలాయన్నారు. వీటన్నింటిపై విచారణ చేసి తొలగించమని చెప్పాం.. ఎన్నికల కమిషన్ వారు సరైన సమాదారం లేకుండా ఫారం -7 అప్లై చేస్తే కేసు పెడతామన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రెండు, మూడు చోట్ల ఓటు హక్కు ఉన్నవారికి కూడా ఒక చోట మాత్రం ఓటుహక్కు కలిగి ఉండేలా కఠినమైన నిబంధనలు తీసుకురావాలని అధికారులకు



విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న విల్లాస్, ఆలమూరు జగనన్న కాలనీలో ఫేక్ ఆధార్ అకార్డులను మార్ఫింగ్ చేసి కొంతమంది బిఎల్ఓ లద్వారా ఫామ్ -6లను అన్‌లైన్ లో ఎక్కిస్తున్నారన్నారు. వీటిపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఇంటి నెంబరు మరియు ఆధార్ నెంబర్లు చెక్ చేసి ఫామ్ - 6 లను అనుమతించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

నారా లోకేష్ సహకారంతో

# 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం) : నియోజకవర్గంలోని పేద మహిళల్లో ఎనలేని ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబ అవసరాల కోసం అదనపు ఆర్థిక లాభాలను గడించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు ఆసరాగా నిలుస్తున్నారని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 22వ బ్యాచ్‌కు చెందిన 40 మంది మహిళలకు శనివారం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. అనంతరం నారా లోకేష్, బ్రాహ్మణిల 16వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు నియోజకవర్గ తెలుగు మహిళలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమలో సృజనాత్మకత పెంపొందించుకుని సొంతంగా ఎదగగలమనే ధీమాను వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. నారా లోకేష్ సహకారంతో కుట్టు శిక్షణ నేర్చుకున్న ప్రతి మహిళ ఇప్పుడు ఎంతగానో రాణిస్తున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి



మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు అర్థిక సాయం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి అకుల జయసత్య, రాష్ట్ర టీడీపీ మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, దుగ్గిరాల మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు అలపాటి జానకీదేవి, వి. స్వరూప రాణి, టి శివకోటేశ్వరి, సి.హెచ్ అనురాధ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం

మార్కాపురం (చైతన్యరథం): మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి అధ్వర్యంలో "మహాశక్తి" భవిష్యత్‌కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కార్యక్రమం మార్కాపురం పట్టణం లోని 10 వ వార్డ్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు, ఆడబిడ్డ నిది క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ శిలిండర్లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిఎ ల్ కౌన్సిలర్స్ కొప్పుల సంధ్యరాణి శ్రీనివాసులు, సయ్యద్ ఆశ్రఫున్నిసా గఫార్,జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి చాబోలు పెద్దక్క,తెలుగు మహిళలు పారుమాంచాల సునీత,పఠాన్ అలియా భాను, కొప్పుల జ్యోతి, కొప్పుల శ్రావణి ,పూసల లక్ష్మి, జ్యోతి, గుర్రం సుబ్బలక్ష్మి, శేషమ్మ, ఉప్పుల లక్ష్మి, నాగలక్ష్మి, లలిత, చిట్టి, విజయలక్ష్మి తదితర తెలుగు మహి శలు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మడగాస్కర్ క్రీడా పోటీల్లో తొక్కిసలాట

- 13 మంది మృతి



మడగాస్కర్ : ద్వీప దేశమైన మడగాస్కర్‌లో ఘోరం జరిగింది. మడగాస్కర్ రాజధాని అంటననారివోలో నిర్వహించిన క్రీడా పోటీల్లో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని ఆ దేశ ప్రధాని క్రిస్టియన్ ఎన్నే అధికారికంగా ప్రకటించారు.

అంటననారివో వేదికగా 11వ ఇండియన్ ఓసియన్ క్రీడల పోటీలను ప్రారంభించగా, ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు 50 వేల మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ క్రమంలో స్టేడియం ప్రధాన ద్వారం వద్ద తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు కిందపడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో బాధిత వ్యక్తులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఒకరికొకరు తోసుకోవడం వల్లే తొక్కిసలాట జరిగిందని మడగాస్కర్ అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా పేర్కొన్నారు. గత 40 ఏండ్లుగా నైరుతి హిందూ మహాసముద్ర దీవుల మధ్య పలు విభాగాల్లో క్రీడల పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రతి నాలుగేండ్లకు ఒకసారి నిర్వహించే ఈ పోటీలను ఈసారి మడగాస్కర్‌లో నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి కానుకగా తెలంగాణ కూజా



దక్షిణాఫ్రికా: బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాకు తెలంగాణకు చెందిన సురాహి (కూజా) జతను ప్రధాని మోదీ బహూకరించారు. ఆయన భార్యకు నాగాలాండ్ శాలువను అందించారు. బీదర్ బిద్రీ కలశాన్ని ఓ దేశ నేతకు, మధ్యప్రదేశ్ గోండు పెయింటింగ్‌ను బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్‌కు, డోక్రా ఆర్ట్‌వర్క్‌ను గ్రీస్ ప్రధానికి, ఆయన భార్యకు మేఘాలయ శాలువను బహూకరించారు.

# జపాన్ సీ ఫుడ్‌పై చైనా నిషేధం

- అణుజలాల విడుదల నేపథ్యంలో నిర్ణయం....
- వెంటనే అమల్లోకి నిషేధం...

చైనా : ఫుకుషిమా అణువిద్యుత్ కేంద్రం నుంచి అణుజలాలను సముద్రంలోకి విడుదలచేస్తున్న నేపథ్యంలో జపాన్ నుంచి వచ్చే సముద్ర సంబంధ ఆహారపదార్థాలపై చైనా నిషేధం విధించింది. అణుధార్మిక జలాలను సముద్రంలోకి విడిచిపెట్టడంపై జపాన్ మత్స్యకారులు సహా చైనా, దక్షిణకొరియా వంటి దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ అంశం రాజకీయ, దౌత్యపరమైన సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలో జపాన్ సీఫుడ్ పై చైనా నిషేధం విధించింది. ఈ నిషేధం వెంటనే అమల్లోకి వస్తుందని చైనా కస్టమ్స్ అధికారులు ప్రకటించారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. చైనా నిషేధం కారణంగా వ్యాపారాలు దెబ్బతిన్నవారికి పరిహారం చెల్లిస్తామని టోక్యో ఎలక్ట్రిక్ కంపెనీ హెూల్డింగ్స్ అధ్యక్షుడు ప్రకటించారు.

అ ణుజలాల విడుదలకు సంబంధించిచైనాకు శాస్త్రీయ అంశాలు వివరించి నిషేధం తొలిగించేలా చూస్తామని చెప్పారు. పసిఫిక్ మహాసముద్రంలోకి జపాన్ తొలి విడత అణుజలాల విడుదలను ప్రారంభించింది. సునామీ దెబ్బతో నిరుపయోగంగా మారిన ఫుకుషిమా అణు విద్యుత్ కేంద్రం నుంచి రేడియో యాక్టివ్ నీటిని తొలిసారిగా విడుదల చేశారు. కంట్రోల్ రూమ్‌లో టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ హెూల్డింగ్స్ సిబ్బంది.. నీటి పంపును ఆన్ చేసి సముద్రంలోకి విడుదల చేసే వివాదాస్పద ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కొన్ని దశాబ్దాల పాటు సాగనుంది. ఫుకుషిమా అణువిద్యుత్ కేంద్రంలో ప్రస్తుతం 1.34 మిలియన్ టన్నుల అణువ్యర్థ జలాలు నిల్వ చేసి ఉంచారు. వెయ్యి ట్యాంకుల్లో ఈ రేడియో యాక్టివ్ నీరు పోగుబడి ఉంది.



2023లో 31 వేల టన్నుల అణు వ్యర్థ జలాలను పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయాలని జపాన్ యోచిస్తోంది. 4 విడతలుగా ఒక్కో దఫాలో 7వేల 8వందల టన్నుల అణు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టనున్నారు.

జపాన్ ప్రభుత్వ నిర్ణయాన్ని చైనా, దక్షిణ కొరియాతో సహా.. పసిఫిక్ ద్వీప దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జపాన్‌ది స్వార్థపూరిత, బాధ్యతారాహిత్య చర్య అని చైనా మండిపడింది. మానవాళికే జపాన్ ముప్పు తెచ్చిందని ఆక్షేపించింది. జపాన్ నుంచి దిగుమతి చేసుకునే సముద్ర ఆహార ఉత్పత్తులపై నిషేధం విధించింది. దక్షిణకొరియా కూడా సునామీ ప్రభావిత ప్రాంతాల్లో వేటాడిన చేపలు, వ్యవసాయ ఉత్పత్తులపై నిషేధాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. జపాన్ చర్య వల్ల తమ ప్రజలకు ఎలాంటి హానీ జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపడతామని హామీ ఇచ్చింది.

# ప్రిగోజిన్‌ను మేం చంపలేదు : రష్యా

మాస్కో : ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు మద్దతుగా పోరాడిన కిరాయి సైన్యం 'వాగ్నర్ గ్రూప్ అధిపతి యెవ్‌గెని ప్రిగోజిన్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించాడు. అయితే, అతడిది ప్రమాదవశాత్తు సంభవించిన మరణం కాదని, రెండు నెలల క్రితం వాగ్నర్ గ్రూప్ చేసిన తిరుగుబాటును మనసులో పెట్టుకుని రష్యా అధ్యక్షుడు పుతినే ప్రిగోజిన్‌ను హత్య చేయించాడని పశ్చిమ దేశాల అధినేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా క్లారిటీ ఇచ్చింది. వాగ్నర్ చీఫ్‌ను తామే హత్య చేయించామంటూ జరుగుతున్న ప్రచారం పచ్చి అబద్ధమని చెప్పింది. ప్రిగోజిన్‌ను తాము హత్య చేయించలేదని స్పష్టం చేసింది. పశ్చిమ దేశాల రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని పేర్కొంది. కాగా, రష్యా సేనలకు మద్దతుగా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసిన వాగ్నర్ గ్రూప్.. రెండు నెలల క్రితం రష్యాపై తిరుగుబాటు చేసి కలకలం రేపింది.

ఆ తర్వాత బెలారస్ అధ్యక్షుడి జోక్యంతో ఆ తిరుగుబాటు సమస్య సద్దుమణిగింది.

తిరుగుబాటును విరమించుకున్న అనంతరం ప్రిగోజిన్‌కు బెలారస్ అధ్యక్షుడు ఆశ్రయం ఇచ్చాడు. ఈ క్రమంలో గత బుధవారం మాస్కోలో జరిగిన విమాన ప్రమాదంలో ప్రిగోజిన్ మరణించాడు. ప్రమాదానికి గురైన విమానం ప్రయాణికుల జాబితాలో ప్రిగోజిన్ పేరు ఉన్నదని రష్యా ప్రకటించింది.





# ఆరో తరగతి బాలిక ఆత్మహత్యాయత్నం

- స్కూల్ భవనంపై నుంచి దూకిన బాలిక
- ఆమె స్కూల్ బ్యాగులో వెతికితే..!

రాంచీ : చక్కగా చదువుకుంటూ ఆడుకోవాల్సిన వయసులో ఆరో తరగతి బాలిక ఆత్మహత్యాయత్నం చేసింది. ఆ వయసులో ఆ బాలిక చిన్న కష్టాన్ని కూడా తట్టుకోలేకపోయింది.. ఒత్తిడిని భరించలేకపోయింది. స్కూల్ భవనంపై నుంచి కిందకు దూకింది. ఈ ఘటన ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగింది. రాంచీలోని సేక్రేడ్ హార్ట్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో స్కూలు భవనం పైకప్పుపై నుంచి దూకేసింది. పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి దూకి తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని హుటా హుటిన ఆస్పత్రికి తరలించారు.

ఆ హాస్పిటల్‌లో ఆ బాలిక చావు బతుకుల మధ్య పోరాడుతోంది. శు క్రవారం పాఠశాల టెర్రస్‌పై నుంచి దూకడానికి ముందు, ఆ విద్యార్థిని 3 సార్లు భవనం పైకి వెళ్లి తిరిగి కిందకు వచ్చింది. చివరికి ఉదయం 11 గంటల సమయంలో టెర్రస్ పైకి చేరుకుని అక్కడి నుంచి దూకేసింది. తీవ్రంగా గాయపడిన ఆమెను రాంచీలోని పరాస్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ బాలిక స్కూల్ బ్యాగ్ వెతకగా అందులో ఓ నోట్ కనిపించింది. 2023వ సంవత్సరం తనకేం బాగోలేదని ఆ నోట్‌లో రాసింది. నేను కుటుంబ సమస్యలు, చదువుల ఒత్తిడి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను. ఈ సంవత్సరం నాకు అంతా చెడే జరిగిందని ఆ బాలిక తన నోట్‌బుక్‌లో రాసింది. తీవ్ర గాయాలతో హాస్పిటల్‌లో చేరిన బాలికను బతికించేందుకు వైద్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బాలిక శరీరంలో చాలా చోట్ల ఎముకలు విరిగిపోయాయి. ప్రస్తుతం ఆ బాలికను వెంటిలేటర్‌పై ఉంచారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.



# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌వి కుటుంబానికి చెందిన నలుగురు మృతి -



జెద్దా : సౌదీ అరేబియాలోని రియాద్ సమీపంలో శుక్రవారం (ఆగస్టు 25న) జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్ఆర్ఎస్‌బి కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఉమ్రా ప్రదర్శన అనంతరం వారు కువైట్కు తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఏపీలోని శ్రీ అన్నమయ్య మదనపల్లికి చెందిన దండు గౌస్ బాషా కువైట్ లోని అమెరికన్ యూనివర్సిటీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ మధ్యే కొత్త కారు కొన్నాడు. ఆ కారులో తన భార్య తబారక్ సర్వర్, ఇద్దరు కుమారులు ఏహాన్ (2), దామీల్ (ఎనిమిది నెలలు )లతో కలిసి ఉమ్రా ప్రదర్శన చూసేందుకు కువైట్ నుంచి సౌదీ అరేబియాకు వెళ్లాడు. సౌదీలోని మక్కా, మదీనా దర్శించుకున్నాడు. మదీనాలోని ప్రవక్త మసీదులో ఉమ్రా నిర్వహించి.. ప్రార్థనలు చేశాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి తిరిగి కువైట్ కు వెళ్తుండగా శుక్రవారం (ఆగస్టు 25న) రోడ్డు ప్రమాదం జరిగింది. రియాద్లోని 120 కిలోమీటర్ల సమీపంలో హఫ్నా తువాఖ్ రహదారిపై కారు డివైడర్ ను ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగురు స్పాట్ లోనే చనిపోయారు. నలుగురి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. కారులోని పాస్ పోర్టులు, ఇతరత్రా సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. చనిపోయిన వారిని గుర్తించడం అక్కడి పోలీసులకు కష్టంగా మారింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సిద్దిఖ్ తువ్వూర్.. మలయాళీ సంఘం కార్యకర్తల సహాయంతో బాధితులను గుర్తించి.. వారి కుటుంబ సభ్యులకు విషయాన్ని చేరవేశాడు. విషయం తెలియగానే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. నలుగురు మృతదేహాలను రుమా జనరల్ మార్చురీకి తరలించారు. దుబాయ్ చట్ట ప్రకారం.. ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత డెడ్ బాడీలను ఇండియాకు పంపించనున్నారు. రోడ్డు ప్రమాదం గురించి తెలిసి గౌస్ బాషా తల్లిదండ్రులు షాక్ కు గురయ్యారు.

# అధికారులూ..
## జగన్ ని నమ్ముకున్నారో జాగ్రత్త..


అడ్డగోలుగా ఓట్ల తొలగింపు

అనంతపురం జడ్పీ సీఈఓపై సస్పెన్షన్ వేటు

విధివిధానాలు పాటించకపోవడంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం

తెదేపా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫిర్యాదుతో చర్యలు

ఈనాడు, అమరావతి: అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో విధి విధానాలు పాటించకుండా ఓట్లు తొలగించడంపై కేంద్ర ఎన్నికల సంఘం కన్నెర్ర చేసింది. బాధ్యులైన ... బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ... అనుమతి లేకుండా ... నియోజకవర్గంలో 2020 ... సంవత్సరాల్లో తెదేపా

భాస్కర్ రెడ్డి

SUSPENDED

అనంతపురం జడ్పీ గత సీఈవోపైనా సస్పెన్షన్ వేటు

ఉరవకొండలో అడ్డగోలుగా ఓట్ల తొలగింపు పర్యవసానం

ఈనాడు, అమరావతి: అనంతపురం జిల్లా ... ర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా (ఈఆర్వో) వ్యవహరించిన శోభ స్వరూపారాణిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు

శోభ స్వరూపారాణి


భాస్కర్ రెడ్డి

భारत निर्वाचन आयोग
ELECTION COMMISSION OF INDIA

**దొంగ ఓట్లు సృష్టించి, టిడిపి ఓట్లు తొలగించిన ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా పరిషత్ సిఈఓగా ఉన్న భాస్కర్ రెడ్డిని, మాజీ జెడ్పీ సీఈఓ శోభా స్వరూపారాణిని సస్పెండ్ చేసిన కేంద్రం ఎన్నికల కమిషన్**

